# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :450 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 మంగళవారం 17 సెప్టెంబర్2024

Digital Edition


## అక్టోబర్ నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ:

ప్రజా గొంతుక డెస్క్



కొత్త రేషన్ కార్డులు,హెల్త్ కార్డులు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం తెలిపారు.సోమవారం(సెప్టెంబర్16) జారీ చేస్తామని రాష్ట్ర ఉత్తమ్కుమారెడ్డి జలసౌధలో మరో మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డితో కలిసి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు.'పదేళ్లలో



నామమాత్రంగా రేషన్ కార్డులిచ్చారు. ఖరీఫ్ నుంచిన వడ్లకు క్వింటాలుకు 500 అదనంగా ఇవ్వబోతున్నాం జనవరి నుంచిన్ కార్డు దారులకు సన్న బియ్యం ఇస్తాం. పారదర్శకంగా కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలనుకుంటున్నాం. గత ప్రభుత్వ హయాంలో 49476 రేషన్ కార్డులు మాత్రమే ఇచ్చారు. అవి కూడా బై ఎలక్షన్ ఉన్న నియోజక వర్గాల్లో మాత్రమే ఇచ్చారు. పద్ధతి ప్రకారం ఎక్కడా ఇవ్వలేదు. మా ప్రభుత్వ హయాంలో అర్హులైన అందరికి రేషన్కార్డులిస్తాం'అని తెలిపారు.

## జనసేన నుండి జాని మాస్టర్ సస్పెండ్

ప్రజా గొంతుక డెస్క్



కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్కు వరుసషాక్లు తగులుతున్నాయి. ఆయనపై అత్యాచారం కేసునమోదవ్వడంతో జనసేన పార్టీ క్రమశిక్షణ చర్యలుతీసుకుంది. జనసేన పార్టీలో జానీ మాస్టర్క్రియాశీలకంగా పనిచేస్తుండటంతో కేసు నేపథ్యంలోపార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని షేక్ జానీనిపార్టీ ఆదేశించింది. ఈమేరకు అధికారిక ప్రకటననుజనసేన విడుదల చేసింది. వేములపాటి అజయ్ పేరుతోఈ ప్రకటన విడుదలైంది. జానీ మాస్టర్పై రాయదుర్గంపోలీస్ స్టేషన్లో కేసు నమోదైన క్రమంలో పార్టీనాయకత్వం ఈ నిర్ణయం తీసుకుంది. తక్షణమే ఈఆదేశాలు అమలులోకి వస్తాయని ప్రకటనలోపేర్కొన్నారు.

## పవన్ కళ్యాణ్ ప్రపంచ రికార్డు...

ప్రజా గొంతుక డెస్క్



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ బాధ్యతలు స్వీకరించిన 100 రోజులలోపే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ సభల నిర్వహణ ప్రపంచ రికార్డు సాధించింది. ఆగస్టు 23వ తేదీన 'స్వర్ణ గ్రామ పంచాయతీ' పేరిట రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 13,326 పంచాయతీల్లో ఒకే రోజు గ్రామ సభలు నిర్వహించారు. రూ.4500 కోట్ల విలువైన ఉపాధి హామీ పనులకు తీర్మానాలు చేశారు. ఒకే రోజు ఈ స్థాయిలో ప్రజల భాగస్వామ్యంతో సభలు నిర్వహించడం అతి పెద్ద గ్రామ పాలనగా గుర్తిస్తూ వరల్డ్ రికార్డ్స్ యూనియన్ తమ రికార్డుల్లో నమోదు చేసింది. ఈ మేరకు సోమవారం ఉదయం హైదరాబాద్లోని పవన్ కల్యాణ్ నివాసంలో కార్యక్రమం నిర్వహించారు. ఇందుకు సంబంధించిన పత్రాన్ని, మెడల్ను వరల్డ్ రికార్డ్స్ యూనియన్ అఫిషియల్ రికార్డ్స్ మేనేజర్ క్రిస్టఫర్ టేలర్ క్రాఫ్ట్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు అందజేశారు. గ్రామాలకు స్వపరిపాలన అందించాలనే ఆకాంక్షతో మొదలైన ఈ ప్రయాణంలో ఈ కొత్త మైలు రాయిని అందుకోవడంఆనందంగా ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంతి పవన్ కళ్యాణ్ అన్నారు.

# రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్రెడ్డి

ప్రజా గొంతుక డెస్క్





తెలంగాణ సచివాలయం ఎదుట ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ విగ్రహాన్ని సీఎం రేవంత్రెడ్డి ఆవిష్కరించారు.తెలంగాణ సచివాలయం ఎదుట ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ విగ్రహాన్ని సీఎం రేవంత్రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, సీతక్క, కొండా సురేఖ, రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ సలహాదారులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్చార్జి దీపా దాసమున్షీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్కుమార్ గౌడ్ తదితరులు హాజరయ్యారు.అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సభలో సీఎం రేవంత్రెడ్డి మాట్లాడారు. దేశ ప్రజల కోసమే రాజీవ్ గాంధీ ప్రధాని పదవి చేపట్టారని, ప్రజలకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించారని అని అన్నారు. "రాష్ట్రానికి గ్రామాలే పట్టుకొమ్మలని మహాత్మ గాంధీ అన్నారు. గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసిన నేత రాజీవ్ గాంధీ. 72,73వ రాజ్యాంగ సవరణ ద్వారా నేరుగా గ్రామాలకు నిధులు కేటాయించారు. ఆడబిడ్డలకు రాజ్యాధికారం ఇచ్చారు. ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేశారు" అని తెలిపారు.త్యాగం అంటే ఏంటో ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత తనపై ఉంది. రూ.వేల కోట్ల సంపదను దేశం కోసం త్యాగం చేసిన నాయకుడు, స్వాతంత్ర్యం కోసం జైలుకు వెళ్లిన వ్యక్తి, స్వాతంత్ర్యం తర్వాత దేశాన్ని ఐక్యంగా ఉంచిన నేత నెహ్రూ. ఆయన కట్టిన ప్రాజెక్టులు ఇప్పటికీ ఆయన పనితనానికి సజీవ సాక్ష్యాలుగా ఉన్నాయి. నెహ్రూ అధికారంలో ఉన్నప్పుడు ఇందిరా గాంధీ ఏ బాధ్యత తీసుకోలేదు. కొందరు మాత్రం తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని మంత్రి పదవులు పొందుతున్నారు.బ్యాంకులను ప్రభుత్వపరం చేసి పేదలకు ఇందిరా గాంధీ మంచి చేశారు. లక్షల ఎకరాల భూములను పేదలకు పంచి పెట్టింది ఇందిరా గాంధీ కాదా? దేశంలో రిజర్వేషన్లు తెచ్చింది కాంగ్రెస్ పార్టీ కాదా? "అని అన్నారు. రాజీవ్ గాంధీ సాంకేతిక విప్లవం తీసుకురావడం వల్లే ఇప్పుడు మనం ప్రపంచంతో పోటీ పడగలుతున్నాం.రాజీవ్ గాంధీ తర్వాత సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఏ పదవీ తీసుకోలేదు. పదవి త్యాగం అంటే వాళ్లవి. తెలంగాణ బిడ్డ పీవీని ప్రధానిని చేసింది సోనియా గాంధీ కాదా? గాంధీ కుటుంబం గురించి కేసీఆర్ కుటుంబానికి తెలుసా? అడ్డగోలుగా మాట్లాడితే చూస్తూ ఊరుకుంటామనుకున్నారా? గత పాలకులు సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం పెడదామనుకున్నారట. పదేళ్లలో ఎందుకు పెట్టలేదు? "అని సీఎం ప్రశ్నించారు.

### రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణకు వ్యతిరేకంగా

## నేడు తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకాలు..

ప్రజా గొంతుక డెస్క్



సచివాలయం ముందు తెలంగాణ ,తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడానికి వ్యతిరేకంగా రేపు రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకాలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. తెలంగాణలోని అన్ని నియోజకవర్గాల్లో తెలంగాణ



తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రజలకుతెలంగాణ తల్లి కోసం కేటాయించిన స్థానంలో కేవలం రాజకీయ దురుద్దేశంతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టి, తెలంగాణ తల్లిని అవమాన పరిచిన రేవంత్ రెడ్డి వైఖరిని ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు బుద్ధి చెబుతారు. తెలంగాణ అస్తిత్వంతో పెట్టుకున్నోళ్లెవరూ రాజకీయాల్లో బతికి బట్టకట్టలేరన్న విషయం రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని బీఆర్ఎస్ పార్టీ పేర్కొంది.

## రాజీనామాకు గవర్నర్ అపాయింట్మెంట్ కోరిన ఢిల్లీ సీఎం కేజ్రీవాల్

ప్రజా గొంతుక డెస్క్



కేజ్రీవాల్‌ను ఆప్ సీనియర్ నేతలు మనీష్ సిసోడియా, రాఘవ్ చద్దా ఉదయం కలుసున్నారు...నలభై ఎనిమిది గంటల్లో ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించిన అరవింద్ కేజ్రీవాల్ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాను కలుసుకునేందుకు అపాయింట్‌మెంట్ కోరారు. మంగళవారం సాయంత్రం 4.30 గంటలకు కలుసునేందుకు ఎల్జీ అనుమతించినట్టు 'ఆప్' వెల్లడించింది. ఈ సమయంలోనే తన రాజీనామాను కేజ్రీవాల్ సమర్పించే అవకాశాలున్నట్టు తెలిపింది.కాగా, ఎన్నికల వరకూ పార్టీ నేతల్లో ఒకరు ముఖ్యమంత్రిని చేయనున్నట్టు పార్టీ సమావేశంలో కేజ్రీవాల్ వెల్లడించిన నేపథ్యంలో ఇందుకు సోమవారంనాడు కసరత్తు జరిగింది. కేజ్రీవాల్ ను ఆప్ సీనియర్ నేతలు మనీష్ సిసోడియా, రాఘవ్ చద్దా ఈరోజు ఉదయం కలుసున్నారు. మరోవైపు, కేజ్రీవాల్ జైలులో ఉన్న సమయంలో పార్టీ కీలక బాధ్యతలు నిర్వహించిన అతిషి ముఖ్యమంత్రి రేసులో ముందున్నారని ప్రచారం జరుగుతోంది. ఇదే సమయంలో సునీత కేజ్రీవాల్, గోపాల్ రాయ్ పేర్లు కూడా వినిపిస్తున్నాయి. గత శుక్రవారం బెయిలుపై విడుదలైన కేజ్రీవాల్ అనూహ్యంగా పార్టీ కార్యకర్తలు సమావేశంలో రాజీనామా ప్రకటన చేశారు. 48 గంటల్లో రాజీనామా చేస్తానన్నారు. సుప్రీంకోర్టు తనకు న్యాయం చేసిందని, ప్రజాకోర్టులోనూ న్యాయం జరిగిన తర్వాతే తిరిగి సీఎం సీట్లో కూర్చుంటానని చెప్పారు. ఈ ఏడాది చివర్లో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలతో పాటే ఢిల్లీ అసెంబ్లీకి కూడా ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు.

# రామ్ నగర్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద కార్యక్రమం




(ప్రజా గొంతుక న్యూస్) నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రతినిధి// షేక్ షాకిర్

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు మండలం నిడమనూరు గ్రామంలో రామ్ నగర్ యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా ఈ రోజు తేదీ 16/09/2024 సోమవారం సాయంత్రం 6 గం లకు గణపతి మండపం దగ్గర మహాఅన్నప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నాం కావున భక్త మహా శ్రేయులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా కోరుకుంటున్నాము అన్నప్రసాద దాతః వల్లేపు భూషయ్య :పద్మ

రామ్ నగర్ యూత్ కమిటీ

నిడమనూరు నల్లగొండ.జిల్లా

# తలసేమియా చిన్నారికి అండగా నిలిచిన రక్తదాత రవి...

సకాలంలో రక్తం అందే విధంగా కృషిచేసిన సాయి కృష్ణ...

ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..

ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 15. (కరుణాకర్ )



నిజామాబాద్ జిల్లా బెజ్జోరా కు చెందిన భార్గవ్ (10) తలసేమియా వ్యాధితో బాధపడే చిన్నారికి అత్యవసరంగా ఏ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో తెలంగాణ యూనివర్సిటీలో జూనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న ఐవి ఎఫ్ సేవాదళ్ నిజామాబాద్ జిల్లా ఇన్ ఛార్జ్ సాయి కృష్ణ కు తెలియజేయడంతో వెంటనే స్పందించి యూనివర్సిటీలో సెక్యూరిటీ గార్డ్ గా విధులు నిర్వహిస్తున్న రవి సహకారంతో రక్తాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకులో అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడే చిన్నారులకు ప్రతి 15 రోజులకు ఒకసారి చొప్పున జీవితాంతం రక్తం అవసరం ఉంటుందని అలాంటి చిన్నారులు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 200 లకు పైగా, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 10 వేలకు పైగా ఉన్నారని వారికి రక్తాన్ని అందజేయాల్సిన బాధ్యత త సమాజంలోని ప్రతి ఒక్కరి పైన ఉన్నది అన్నారు.తలసేమియా చిన్నారికి రక్తం అవసరం ఉందని తెలియజేయగానే వెంటనే స్పందించిన సాయి కృష్ణ రక్తదాత రవికి ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా,రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ రాజన్న తరపున అభినందనలు తెలియజేశారు,వీరిని స్ఫూర్తిగా తీసుకొని రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.రక్తదానం చేయాలనుకున్న వారు వారి యొక్క వివరాలను 9492874006 నెంబర్ కు తెలియజేయాలని అన్నారు.

# తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ కామారెడ్డి ముఖ్య అతిథులు. పటేల్ రమేష్ రెడ్డి

ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి(కరుణాకర్ ). సెప్టెంబర్ 16.24

నేడు కామారెడ్డి సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి జాతీయ పతాక ఆవిష్కరణ చేస్తారని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తారని చెప్పారు. ఈ సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి చైర్మన్ మాట్లాడుతారని పేర్కొన్నారు. ఉద్యోగులు, జిల్లా ప్రజలు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.



17 సెప్టెంబర్ 2024 మంగళవారము
ఉదయం 10.00 గం॥లకు
సమీకృత జిల్లా కార్యాలయముల భవన సముదాయము
కామారెడ్డిలో జరుగు
తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవ వేడుకలలో
పాల్గొని విజయవంతము చేయవలసినదిగా కోరనైనది.

: కార్యక్రమం :
జాతీయపతాక ఆవిష్కరణ

: ముఖ్యఅతిథి :
గౌ॥శ్రీ॥ పటేల్ రమేష్ రెడ్డి
చైర్మన్, తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ గారిచే
ముఖ్యఅతిథి గారికి
గౌరవ వందనం

కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్
కామారెడ్డి.

# ఆర్థిక సహాయం అందజేత



వలిగొండ సెప్టెంబర్ 16 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండలంలోని. అరూరు గ్రామంలో పురమ శ్రీనివాస్ అనారోగ్య కారణాల వల్ల ఆదివారం మృతి చెందడం జరిగింది., వారి కుటుంబానికి 5000 ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని %ణజజ% ఉపాధ్యక్షులు వాకిటి అనంత రెడ్డి మరియు కొడితాల కరుణాకర్ 3000 అందజేశారు .ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, మాజీ ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు, జనరల్ సెక్రటరీ ,దమెర అంజయ్య ,బుర్ర శ్రీ శైలం, వేముల ఎట్టయ్య,పోలపాక నరసింహ ,ఐలపాక స్వామి,మరి ముత్యాలు ,మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# నూతన పీసీసీ అధ్యక్షులని సన్మానిచ్చిన. పోసానిపేట గ్రామ మాజీ సర్పంచ్. మహేందర్ రెడ్డి.

ప్రజాగొంతుక కామారెడ్డి. ప్రతినిధి. సెప్టెంబర్ 15. రామారెడ్డి మండలం.



నూతనంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది రానున్న రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అధ్యక్షులు చెప్పడం జరిగింది కామారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని రానున్న రోజుల్లో అన్ని మండలాల్లో కృషి చేయాలని సూచించడం జరిగింది దానికి మేము సహకరిస్తామని చెప్పడం జరిగింది అధ్యక్షుల వారికి శు భాకాంక్షలు తెలిపిన వారీ లో రామారెడ్డి మండల మాజీ జెడ్పిటిసి నారెడ్డి మోహన్ రెడ్డి పోసానిపేట మాజీ సర్పంచ్ గీరెడ్డి మహేందర్ రెడ్డి రామారెడ్డి మండల్ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ రెడ్యానాయక్ సీనియర్ నాయకుడు తాజ్ మోహన్ రెడ్డి అన్నారం రవీందర్ రెడ్డి రామారెడ్డి మండల్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని శు భాకాంక్షలు తెలపడం జరిగింది

# గణేష్ నిమర్జనంలో పాల్గొన్న నవీన్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 16:



మెదక్ జిల్లా.శివంపేట మండలంలోని బిక్య తండాలో గణేష్ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వారాల గణేష్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు తిరుపతి రాథోడ్, రమేష్ నాయక్, ప్రకాష్, గోపి, భాస్కర్, లాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# అంతక్రియలకు ఆర్థిక సహాయం అందజేసిన మహేష్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 16:



మెదక్ జిల్లా.శివంపేట మండలం, కొంతాన్ పల్లి గ్రామంలో తంబలి నర్సింలు కొద్ది రోజులగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మరణించడం జరిగింది. గ్రామస్తులు ద్వారా తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా తన సొంత నిధులనుండి 5,000 వేల రూపాయలను స్థానిక బిఆర్ఎస్ నాయకుల చేతుల మీదగా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల మాజీ అధ్యక్షులు నాగేశ్వరరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు సంతోష్ కుమార్, తాజా మాజీ ఉపసర్పంచ్ ఆకుల సంధ్యారాణి శివకుమార్, మాజీ సర్పంచ్ జంగం దేవలింగం, మాజీ వార్డు సభ్యులు గుండు శంకర్, ఉప్పరి వెంకటేష్, బాలేష్, నందు, శ్రీనివాస్, సత్యనారాయణ, వెంకటేష్, ఎల్లయ్య, నర్సింలు మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేయాలి

వీసం నరేందర్ .టి పి ఎస్ ఎఫ్. జిల్లా ప్రధాన కార్యదర్శి

యాదాద్రి భువనగిరి సెప్టెంబర్ 16 ప్రజా గొంతుక ప్రతినిధి



ఫిబ్రవరి 2 నుంచి గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారుల పరిపాలనలో క్షేత్ర స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు ఆర్థికంగా మానసికంగా అనేక కష్టాలను పడుతూ గ్రామపంచాయతీలలో పరిపాలనను అందిస్తూ గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారు. . గ్రామపంచాయతీలో అభివృద్ధి చేయడానికి నిధులు లేక బకాయి ఉన్న నిధులు కట్టలేక. ఇబ్బందులు ఎదురవుతున్నాయని.టి పి ఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి . వీసం. నరేందర్ .అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..ఇదిలా ఉంటే గ్రామపంచాయతీ అకౌంట్ లలో డబ్బులు లేక పంచాయతీ కార్యదర్శులు అప్పులు చేసి వడ్డీలకు డబ్బులు తెచ్చి జిల్లాలో 421 గ్రామపంచాయతీ లను నడుపుతున్నారు. అని ఆయన అన్నారు. 6 నెలల నుండి 15వ ఆర్థిక సంఘం నిధులు రాక అలాగే సుమారు 20 నెలల నుండి గ్రామపంచాయతీలకు రావాల్సిన రాష్ట్ర గ్రాంట్స్ కూడా రాకపోవడంతో ట్రాక్టర్ %జువీ×% లు, రోజువారి ట్రాక్టర్ డీజిల్, ట్రాక్టర్ రిపేర్లు చేయుటకు, సానిటేషన్ నిర్వహణకు,మోటార్ రిపేర్లు, వీధి దీపాల నిర్వహణకు, సిబ్బంది వేతనాలకు,ఫాగింగ్ చేయుటకు,వాటర్ ట్యాంకుల నిర్వహణ వీటన్నింటికి పంచాయతీ కార్యదర్శులు స్వంతంగా గ్రామపంచాయతీ కోసం అప్పులు చేసి గ్రామాలలో పాపరిపాలన అందిస్తున్నారు. అని ఆయన అన్నారు.నెలకొకసారి వచ్చే జీతాలను ఇటు గ్రామపంచాయతీకి కుటుంబ పోషణకు ఎటు సరిపోకుండా ఆర్థికంగా కార్యదర్శులు కుదేలైతున్నారు.తాజా మాజీ సర్పంచ్లు కూడా మేము ఖర్చు పెట్టిన డబ్బులను వెంటనే చెల్లించాలని కార్యదర్శులపై ఒత్తిడి తెస్తున్నారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు..ప్రభుత్వం తక్షణమే స్పందించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ గ్రాంట్ల నిధులని విడుదల చేసి కార్యదర్శులను ఆర్థిక కష్టాలనుంచి విముక్తి కలిగించాలని ప్రతి పంచాయతీ కార్యదర్శి ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. అని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# వినాయక నిమజ్జనం సమయంలో జాగ్రత్తలు పాటించండి.రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్ర నగర్/,సెప్టెంబర్ 16
(ప్రజా గొంతుక )



వినాయక నిమజ్జనం సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సూచిస్తున్నారు. ముఖ్యంగా నిమజ్జనానికి వెళ్లేవారు చెరువు లోపలికి వెళ్లొద్దని హెచ్చరిస్తున్నారు. పోలీసుల సూచనలు పాటించాలని స్పష్టం చేస్తున్నారు. చెరువులల్లో అధికారులు సూచించిన చోట మాత్రమే నిమజ్జనం చేయాలని స్పష్టం చేస్తున్నారు.ఊరెగింపు సమయంలో విగ్రహం వెళ్లే దారిలో విద్యుత్ తీగలు తగలకుండా సంబంధిత శాఖల సమన్వయంతో చూసుకోవాలన్నారు. చిన్న పిల్లలు నిమర్జనం సమయంలో జాగ్రత్తలు పాటించాలని తల్లిదండ్రులు,పెద్దల పర్యవేక్షణలో ఉండేలా చూసుకోవాలని అన్నారు.

పారిశుద్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు. ఎప్పటికప్పుడు పారిశు ధ్యం మెరుగు పరచాలని సిబ్బంది నీ ఆదేశించారు.

# భరత్ నగర్ టు లక్ష్మీ గణపతి వినాయక మండపం నూతన ప్రెసిడెంట్ రాజ్ మహమ్మద్

కులమతాలకతీతంగా ఏకగ్రీవం చేసిన కమిటీ సభ్యులు





ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా కేతనపల్లి మున్సిపాలిటీ ఏడవ వార్డు సోమవారం లక్ష్మీ గణపతి వినాయక మండపంలో నూతన వార్డు ప్రెసిడెంట్ గా ఎండి రాజ్ మహమ్మద్ ను బస్తి సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా ఏడో వార్డు కౌన్సిలర్ పొలం సత్యం ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు అనంతరం విగ్రహ దాత సూరం కిష్టయ్య దంపతులను నూతన ప్రెసిడెంట్ రాజ్ మహమ్మద్ ను కౌన్సిలర్ పొలం సత్యం ను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించినారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పూసాల వెంకటరత్నం సనత్ రావు చింతల రవి వేముల సత్యం మొగులయ్య దిడ్డి శంకరయ్య మంత్రి బాబన్న బత్తుల రవీందర్ మంత్రి సాగర్ సూరం రవి వేల్పుల చరణ్ ప్రభాకర్ గంధం రవీందర్ రాజయ్య మహిళలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు అనంతరం పూజలు నిర్వహించి ఊరేగింపుగా బయలుదేరి గోదావరిలో నిమజ్జనం చేసినారు

# సెప్టెంబరు-17 తెలంగాణాకు విద్రోహ దినం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం అధ్వర్యంలో సెప్టెంబరు-17 ని తెలంగాణ విద్రోహ దినంగా పాటిస్తూ సదస్సుని నిర్వహించడం జరిగింది. పి డి ఎస్ యు నాయకుడు కా..పి పవన్ అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి కా.జె గణేష్ మాట్లాడుతూ.1948 సెప్టెంబర్ 17 నా తెలంగాణలో జరిగింది విలీనం, విమోచన కాదు అని ముమ్మాటికీ విద్రోహమే అని 1947 ఆగస్టు 15నా దేశంలో అధికార మార్పిడి జరిగినప్పటికీ తెలంగాణ రాష్ట్రం మాత్రం నవాబు పాలనలో ఉంది అని నిరంకుశ నిజాం ప్రభువు పాలనపై తెలంగాణ ప్రజలు సాయుధ తిరుగుబాటు చేసి అనేక వేల ఎకరాల భూములను స్వాధీనం చేసుకున్నారని ఈ క్రమంలోనే ప్రజల తిరుగుబాటు భరించలేక అప్పటికి తెలంగాణ పై సైనిక చర్యకు సిద్ధమైన సర్దార్ వల్లభాయ్ పటేల్ కు నిజాం ప్రభువు లోంగిపోయాడని ఈ సందర్భంలోనే నిజాం ప్రభువు తన ఆస్తుల తో సహా దేశం దాటి వెళ్లాడని పటేల్ సైన్యం తెలంగాణ రైతులను ప్రజలను సైనిక చర్యలకు, దాడులకు గురి చేసి అనేకమంది ప్రాణాలు తీశారు. స్వతంత్ర ప్రాంతంగా ఉండాల్సిన తెలంగాణ ని విలీనం పేరుతో తెలంగాణ ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేశారని కావున సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినం వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వివేక్, నాయకులు సంతోష్, నరేష్, రవి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబరు-17 విలీనం, విమోచన కాదు ముమ్మటికి విద్రోహ దినం.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం అధ్వర్యంలో సెప్టెంబరు-17 ని తెలంగాణ విద్రోహ దినంగా పాటిస్తూ సదస్సుని నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో పి డి ఎస్ యు. జిల్లా నాయకుడు కా.కె.నాగబాబు మాట్లాడుతూ. 1948 సెప్టెంబర్ 17 నా తెలంగాణలో జరిగింది విలీనం,విమోచన కాదు అని ముమ్మాటికీ విద్రోహమే అని 1947 ఆగస్టు 15నా దేశంలో అధికార మార్పిడి జరిగినప్పటికీ తెలంగాణ రాష్ట్రం మాత్రం నవాబు పాలనలో ఉంది అని నిరంకుశ నిజాం ప్రభువు పాలనపై తెలంగాణ ప్రజలు సాయుధ తిరుగుబాటు చేసి అనేక వేల ఎకరాల భూములను స్వాధీనం చేసుకున్నారని ఈ క్రమంలోనే ప్రజల తిరుగుబాటు భరించలేక అప్పటికి తెలంగాణ పై సైనిక చర్యకు సిద్ధమైన సర్దార్ వల్లభాయ్ పటేల్ కు నిజాం ప్రభువు లోంగిపోయాడని ఈ సందర్భంలోనే నిజాం ప్రభువు తన ఆస్తుల తో సహా దేశం దాటి వెళ్లాడని పటేల్ సైన్యం తెలంగాణ రైతులను ప్రజలను సైనిక చర్యలకు, దాడులకు గురి చేసి అనేకమంది ప్రాణాలు తీశారు. స్వతంత్ర ప్రాంతంగా ఉండాల్సిన తెలంగాణ ని విలీనం పేరుతో తెలంగాణ ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేశారని కావున సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినం వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు రవి, యు నాగరాజు, శ్రీనివాస్, వేణు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# చర్ల మండలంలో ఘనంగా ప్రపంచ క్షౌరవృత్తి దారుల దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ చర్ల మండలం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో క్షౌరవృత్తి దారుల దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ మరియు బైక్ ర్యాలీ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తోటపల్లి మాధవ రావు,జిల్లా నాయకులు గంద్రేటి సూర్యనారాయణ,జిల్లా ఉపాధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వర రావు, తోటపల్లి రమణ,చర్ల మండల గౌరవధ్యక్షులు.సంగెపు భీంరాజు, ప్రధాన సలహాదారులు తోటపల్లి శ్రీను, మండల అధ్యక్షులు అలజంగి జోగా రావు, ప్రధాన కార్యదర్శి తోటపల్లి రాంబాబు, కొంద్రు హరీష్, కూర్మపు అప్పాల రాజు,ఉద్దవోలు రామ్మోహన్,మహిళ నాయకులు,మండల కమిటీ సభ్యులందరు పాల్గొని జయప్రదం చేశారు.మండలలో ఉన్న సంఘీయులందరికి భోజనాలు ఏర్పాటు కూడా చేయడం జరిగింది.

# అంబేద్కర్ నగర్ లో అన్నదానం కార్యక్రమం





అన్నదాన దాతలు కమ్మంపాటి సమ్మయ్య జయ దంపతులు
ప్రజా గొంతుక సెప్టెంబర్ 16 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి

ములకలపల్లి మండలంలోని అంబేద్కర్ నగర్ గ్రామంలో జై భీమ్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమాన్ని కాంపాటి సమ్మయ్య దంపతులు ఘనంగా నిర్వహించారు.అదే విధంగా మండపంలో వినాయకునికి పూజారితో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ విఘ్నేశ్వరుడు అందరి విఘ్నాలు తొలగించి కరుణా కటాక్షాలు కురిపించాలని గ్రామ ప్రజలు అంతా సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని వినాయకుని వేడుకున్నారు.అన్నదాన కార్యక్రమానికి సహకరించిన యూత్ పిల్లలకు కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్న కమిటీ సభ్యులను గ్రామ ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు,యూత్,గ్రామ పెద్దలు,మహిళలు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలి



శ్రీ గణేష్ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా తిరుపతమ్మ కథ
అంతరించిపోతున్న కళలకు జీవం పోస్తున్న జానపద కళాకారులు ధరిమి శెట్టి రాజు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ యూత్ సభ్యులు అన్నారు.సూర్యాపేట మండలంలోని తాళ్లకాంపాడు గ్రామంలోని ముత్యాలమ్మ గూడెం వద్ద గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని 16 వార్షికోత్సవం సందర్భంగా శ్రీ గణేష్ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అంతరించిపోతున్న కలలకు జీవం పోసే విధంగా జానపద కళాకారులైన తిరుపతమ్మ కథను దర్మిశెట్టి రాజు, సత్యనారాయణ, యాదగిరి, ప్రజలను ఆకట్టుకునేలా ఆదివారం రాత్రి కళారూపాలను ఆకట్టుకునేలా ప్రదర్శించి గ్రామ ప్రజలకు తిరుపతమ్మ కథను వివరించారు. ప్రస్తుత ఆధునిక కాలంలో జానపద కళాకారులకు ఆదరణ కరువైందని ప్రభుత్వం కళాకారుల సంక్షేమానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. పాలకులు కళలను నిర్లక్ష్యం చేస్తున్నారని హిందూ సాంప్రదాయం ఔన్నత్యం ఎంతో గొప్పదని దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చెప్పారు. ప్రస్తుత సమాజంలో సినిమాలకు సీరియల్లకు ఇచ్చిన ప్రాధాన్యత కళా రూపాలకు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ గణేష్ యూత్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# నష్టపోయిన రైతాంగాన్ని తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలి.



ప్రజా గొంతుకు న్యూస్ ప్రతినిధి /చర్ల మండలం

చర్ల మండల పరిధిలోని గుంపెనగూడెం గ్రామాన్ని సోమవారం అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం మండల నాయకులు కొండా కౌశిక్ సందర్శించడం జరిగింది. ఈ క్రమంలో అక్కడ రైతుల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న గుంపెనగూడెం గ్రామంలో ఇటీవల కురిసిన భయంకరమైన వర్షాల తుఫాన్ల కారణంగా భారీ వరదలు రావడంతో సుమారు 8 ఎకరాలు వరి పంటలు మొత్తం నీట మునిగి రెండు మూడు రోజులు నీరు నిల్వ ఉండడంతో వరి పంటల మొత్తం సర్వనాశనం అయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు తిని తినక కష్టం చేసి చెమటోడ్చి వ్యవసాయమే ఊపిరిగా చేసుకొని బ్రతుకుతుంటారని ఆయన తెలిపారు. ఇప్పటికే దుక్కులపేరిట, కూలీలా పేరిట, ఎరువుల పేరిట, పై మందుల పిచికారీ పేరిట, వరి పంట ఎకరాకు సుమారు 50 వేల రూపాయలు ఖర్చు చేశామని అలా ఎనిమిది ఎకరాల వరకు నష్టం వాటిల్లిందని రైతుల క్లుప్తంగా తెలిపారు అన్నారు. ఈ పెట్టుబడి నగదును బయట ఐదు రూపాయల వడ్డీలకు తీసుకొచ్చి వరి పంట వ్యవసాయానికి పెట్టుబడిగా పెట్టామని తీరా చూస్తే వరదల కారణంగా పంటలు మొత్తం సర్వనాశనం అయ్యాయని రైతన్నలు గోడువెళ్ళబుచ్చారన్నారు. తక్షణమే ఈ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నష్టపోయిన రైతాంగాన్ని గుర్తించి వారిని ఆదుకోవాలని తద్వారా రైతంగాన్ని కాపాడుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నష్టపోయిన రైతులు బంటు ఏడుకొండలు, మెంతుల సత్యనారాయణ, సోడి భద్రమ్మ, బంటు వెంకటేశ్వరరావు, బంటు మల్లయ్య, బంటు మల్లికార్జునరావు, బంటు చిన్న వెంకన్న, సోడే బాలరాజు, మెంతుల శ్రీను, మెంతుల వెంకటేశ్వర్లు,

# యాదాద్రి స్టార్ వన్ లో 51 వేలకు లడ్డు దక్కించుకున్న అభినవ్



కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గాజులరామారం డివిజన్ పరిధిలోని మహాదేవపురం ఫేస్ 2 యాదాద్రి స్టార్ వన్ అపార్ట్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామివారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఆదివారం సాయంత్రం లంబోదరుడి నిమజ్జన కార్యక్రమాన్ని పురస్కరించుకొని నిర్వహించిన లడ్డు వేలం పాటలో అభినవ్ కోటగడ్డ 51000/ వేల రూపాయలకు దక్కించుకున్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి నిమజ్జన ఊరేగింపును భక్తిశ్రద్ధలతో గంగమ్మ ఒడి వద్దకు చేర్చారు. కార్యక్రమంలో సాయిరెడ్డి, గోపాల్, శ్రీనివాస్, లక్ష్మణరావు గుప్తా, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ కోటగడ్డ, నర్సింలు కోటగడ్డ, సాయి తేజ, సాయి చరణ్, శ్రావణ్ కుమార్ , సామెల్, వెంకటేష్ గౌడ్, గిరి వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ నాయకులు మృతుడు రవి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆర్థిక సాయం

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ నాయకులు బూడిది రవి (మండల కాంగ్రెస్ నాయకులు బూడిది శేఖర్ తమ్ముడు) అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న స్థానిక తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మృతుడు బూడిది రవి పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించి బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య స్ఫూర్తితో తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ వారి కుటుంబానికి 5000/-ల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ ఛైర్మెన్ జిల్లాల శేఖర్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, మాజీ ఎంపీటీసీ దిగోజు నర్సింహా చారి,పాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్య, నాయకులు గుండెగాని అయిలయ్య, బొబ్బల అంజి రెడ్డి, ఎద్దు వెంకటేశ్వర్లు,పైళ్ళ దామోదర్ రెడ్డి, తవిటి రాములు, దొంతరబోయిన భాస్కర్, ఎలగందుల శ్రీను, ఎలగందుల మహేష్, తొండల అనిల్, గుండెగాని కిరణ్,యాస సుభాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏకదంత యూత్ అసోసియేషన్ గణేష్ నిమజ్జన కార్యక్రమం

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ దేవేందర్ నగర్ పోచమ్మ బస్తీ లో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏకదంత యూత్ అసోసియేషన్ వారి ఘననాతుడి నిమజ్జన వేడుకలు ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా గణపతి లడ్డులను అసోసియేషన్ సభ్యులు వేలం పాట వేశారు.

ఈ పాటలో మొదటి లడ్డును దేవేందర్ కట్టమైసమ్మ బస్తికి చెందిన అంబదాస్ కుమారుడు ఖాజా భాయ్ 30 వేలకు దక్కించుకొగా, రెండో లడ్డును జగద్గిరిగుట్టకు చెందిన సున్నం సాయికుమార్ ముదిరాజ్ 21 వేలకు దక్కించుకున్నారు. అనంతరం నిర్వహించిన లడ్డు లాటరీలో సున్నం లక్ష్మి విన్నర్ నిలిచి లడ్డును దక్కించుకున్నారు.. వీరికి అసోసియేషన్ ప్రతినిధులు శాలువాతో సత్కరించి లడ్డులను అందజేశారు. ఈ నిమజ్జనం వేడుకల్లో చిన్నారులు, యూత్ సభ్యులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. తదనంతరం కూకట్పల్లి ఐడిఏల్ రంగాధముని చెరువులో గణేశుని నిమజ్జనం చేసి గంగమ్మ ఒడికి చేర్చారు. ఈ వేడుకల్లో ఏకదంత యూత్ సభ్యులు, బస్తీ వాసులు, భక్తులు పాల్గొన్నారు.

ప్రజా గొంతుక

మంగళవారం 17 సెప్టెంబర్2024

# ప్రజా పాలన అంటే, ప్రజా నాయకులను ఆదిరించాలి

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు భీంరెడ్డి నరసింహారెడ్డి, ఎం ఓంకార్ స్మారక స్మృతి చిహ్నాలు ఏర్పాటు చేయాలి.
శ్రీరామ్ సాగర్ రెండవ దశకు భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరు నామకరణం చేయాలి యంసిపిఐ(యు)



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ప్రజా పాలన అంటే ప్రజా నాయకులను ఆదరించాలని ఎంసీపిఐ యురాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరి కుప్పల వెంకన్న, వస్కుల మట్టయ్య, అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో భీమిరెడ్డి నరసింహారెడ్డి విగ్రహం దగ్గర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సందర్భంగా ఎంసిపిఐయు సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావం తర్వాత తెలంగాణ లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా జరుగుతున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ కార్యక్రమం ముగింపు సెప్టెంబర్ 17 ను ప్రజా పాలనా దినం గా జరుపుతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించటం హర్షణీయమని తెలిపారు. సెప్టెంబర్ 17 కు ఉన్న చారిత్రక ప్రాధాన్యతను వక్రీకరించి గుండాలు రౌడీలు చట్టసభల్లో చేరి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను నేటి తరాలకు ఆదర్శంగా నిలబెట్టకుండా పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం లో ప్రజల జీవితమే తమ జీవితంగా భావించి పోరాడిన,తమ భూములను కుటుంబాలను ప్రజలకే సర్వస్వం ధారపోసి రెండు సార్లు యం యల్ ఎగా , మూడు సార్లు యం పి గా గెలిచి నల్గొండ జిల్లా రాజకీయాలను 70 సంవత్సరాలు శాసించిన సాయుధ పోరాటం సమర సేనాని రాష్ట్రపతి అవార్డు గ్రహీత కామ్రేడ్ బీంరెడ్డి నరసింహారెడ్డి స్మృతి చిహ్నం లు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ఉందని చెప్పారు. ప్రజా పాలనా అని చెపుతున్న ఈ ప్రభుత్వం పై ఉందని అందులో బాగంగా ట్యాంక్ బండ్ పై బి యన్ విగ్రహం, నల్గొండ యూనివర్సిటీ కి బి యన్ పేరు, యస్ ఆర్ యస్ పి రెండొవ దశకు బియన్ పేరు పెట్టాలని,అదే విధంగా వరంగల్ జిల్లాలో పీడిత ప్రజల పక్షాన నిలిచి ప్రజలకోసమే తాను తన సతీమణి సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ లక్ష్మక్క లు సర్వం త్యాగం చేశారని గుర్తు చేశారు.నర్సంపేట నుంచి 1972 నుంచి 1994 వరకు శాసనసభ మహానేత గా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ విగ్రహం ట్యాంక్ బండ్ పై పెట్టాలని కోరారు. వరంగల్ - నర్సంపేట రహదారి కి ఓంకార్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు.నర్సంపేటలో దాత దొడ్డా మోహన్ రావు ఇచ్చిన డబుల్ బెడ్ రూం భూములు అన్యాక్రాంతం కాకుండా యంసిపిఐ(యు) పోరాడి జైలు కు వెళ్లి నేటి కి కోర్టుల చుట్టూ తిరుగుతున్న స్థలం లో నిర్మాణం అయిన మెడికల్ కాలేజీ కి ఓంకార్ పేరు పెట్టాలని, ఓంకార్ అంత్యక్రియలు జరిగిన నర్సంపేట స్టేడియం నకు ఓంకార్ పేరు పెట్టాలని, కామ్రేడ్లు బీంరెడ్డి నరసింహ రెడ్డి - ఓంకార్ ల స్మారకార్థం హైదరాబాద్ లో 5 ఎకరాల స్థలం , సూర్యాపేట లో 2 ఎకరాలు, నర్సంపేట లో 2 ఎకరాలు ప్రభుత్వం కెటాయింటం ద్వారా ప్రజా ప్రతినిధులు గా నిస్వార్థ ప్రజా నాయకులు గా బి యన్ ఓంకార్ లను తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సందర్భంగా ఈ ప్రజా పాలన అనే పేరుకు గౌరవం దక్కుతుంది అని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని యంసిపిఐయు సూర్యాపేట జిల్లా కమిటీరాష్ట్ర ప్రభుత్వం నకు విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఏపూరి సోమన్న, నలుగూరి రమేష్, బచ్చుకోటయ్య, మోరపాక ఉగ్రయ్య, లింగంపల్లి ఓంకార్, రాజు అన్వర్, పుతిలిబి భద్రమ్మ, అర్వపల్లి సంజీవ, మెహబూబ్బి, సోమ గాని వెంకన్న, యాకూబ్, జానీ, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పద్నాలగవ మైలు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పర్వేక్షించిన జిల్లా కలెక్టర్రు సి నారాయణ రెడ్డి



(ప్రజా గొంతుక న్యూస్) నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రతినిధి:: షేక్ షాకిర్

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గంహాలియ మున్సిపాలిటీలోని 14 వ మైలు వద్ద గణేష్ నిమజ్జనాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది.అట్టిఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మరియు హాలియా సబ్ ఇన్స్పెక్టర్ సతీష్ రెడ్డి ,మరియు,అనుముల తహసిల్దార్ జయశ్రీ. మరియు కమిషనర్ యం రామ దుర్గారెడ్డి

## మృతుడు రవి కుటుంబానికి కే హెచ్ ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం



ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన బూడిది రవి అనారోగ్యంతో బాధపడుతూ రాత్రి మృతి చెందగా విషయాన్ని తెలుసుకొని మృతుని పార్థీవ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రా రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో 5000 రూపాయల ఆర్థిక సహాయంను బాధిత కుటుంబ సభ్యులకు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కోరే వెంకన్న మండల బీఆరెస్ నాయకులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, కోరే భిక్షపతి,గడ్డం దశరథ , సోలిపురం అరుణ, గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్య, బీఆరెస్ నాయకులు ఎండీ అజీమ్,నాతి రాజు,సోలిపురం శ్రీనివాస్ రెడ్డి,కొల లక్ష్మయ్య, బోడిగె వెంకన్న,గుండేగాని సత్తయ్య, కొండపల్లి అబ్బసాయిలు, సామ శ్రీనివాస్ రెడ్డి,నాతి స్వామి, భిక్షపతి, గుండేగాని మల్లయ్య,బూడిది స్వామి, వెంకన్న, పంజాల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## 1లక్ష 20 వేలు పలికిన వేదాంత భజన మందిరం లడ్డు



లడ్డూను దక్కించుకున్న కొత్తూరి సందీప్



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ శ్రీ వేదాంత భజన మందిరం వద్ద ఏర్పాటుచేసిన విగ్నేశ్వరుని లడ్డూను భానుపురి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లడ్డూ వేలంపాట కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కేంద్రం బొడ్రాయి బజార్ కు చెందిన కొత్తూరు సందీప్ లక్ష ఇరవై వేల రూపాయలకు లడ్డును సోమవారం వేలం పాటలో దక్కించుకున్నారు. మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి చేతుల మీదుగా లడ్డూను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో కుల మతాలకు అతీతంగా, ఘనంగా నిర్వహించుకోవడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వేదాంత భజన మందిరం అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు, కార్యదర్శి నకిరేకంటి రాజశేఖర్, కోశాధికారి సోమ అశోక్ మందిర అర్చకులు ధరూరి సింగరాచార్యులు ధరూరి రాఘవాచార్యులు భానుపురి ఉత్సవ సమితి అధ్యక్షుడు రంగరాజు రుక్మారావు, వివిధ పార్టీల నాయకులు, కౌన్సిలర్లు భానుపురి ఉత్సవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధి, బుద్ధి సమేత వినాయకునికి కళ్యాణ వేడుక



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం గ్రామంలో హెడ్ లాకులు వద్ద తరతరాలుగా వేంచేసియున్న అతి పురాతనమైన స్వయంభు శ్రీ సిద్ధి బుద్ధి సమేత విఘ్నేశ్వర స్వామి వారికి కళ్యాణ మహొత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. గణపతి నవరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని నీటిపారుదల శాఖ వారి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు కృష్ణమూర్తి వేదమంత్రోత్సరణల నడుమ నీటిపారుదల శాఖ అధికారులు రాంప్రసాద్, మధుసూదన్ రావు దంపతుల చేతుల మీదుగా శాస్త్రయుక్తంగా కళ్యాణ క్రతువును నిర్వహించారు. కళ్యాణానంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. తదుపరి స్వామివారు...సాయంత్రం నాలుగు గంటలకు భాజా భజంత్రీలు, మేళతాళాలు, డిజె సౌండ్ లతో ఊరేగింపుగా బయలుదేరి దుమ్ముగూడెం గ్రామ పురవీధుల గుండా భక్తులు ఇచ్చిన మొక్కుబడులను స్వీకరిస్తూ తన తల్లి అయిన గంగమ్మ ఒడికి చేరారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు ఈ ఈ రాంప్రసాద్, డి ఈ లు మధుసూదన్ రావు, ప్రసాద్, మధు, ఏఈ రాజ్ సుహాస్, జేఈలు వెంకటేష్, శ్రీనివాస్ పిటి మస్తాన్ , తదితరులు పాల్గొనగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి అనుగ్రహం పొందారు.

## మానవత్వం చాటుకున్న జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవర్



(ప్రజా గొంతుక న్యూస్) షేక్ షాకిర్:: నల్లగొండ జిల్లా

నల్లగొండ జిల్లా కనగల్.మండలం తెలకంటిగూడెం టోల్ గేట్ వద్ద ఆటో ను వెనకనుండి డీ కొట్టి న టాటా ఏసీ వాహనం ఆటోలో ఉన్న ముగ్గురికిగాయాలుహాలియా నుండి నల్లగొండ కి వస్తున్న జిల్లా కలెక్టర్,ఎస్పీ సంఘటన స్థలాన్ని.పరిశీలన.క్షతగాత్రులను గవర్నమెంట్ ప్రభుత్వ హాస్పిటల్ కి సొంత కాన్వాయ్ లో పంపించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్

## గణేష్ ని నిమజ్జనం కోసం పటిష్టమైన భద్రత...



సీఐ సుబ్బారెడ్డి
ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :

గణేష్ నవరాత్రులు ముగించుకొని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాల వద్ద నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, ఎలాంటి అవాంచనియా సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన భద్రత, ఏర్పాటు చేయాలని. సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి సూచించారు. సోమవారం రోజున పొత్కపల్లి పోలీస్ స్టేషన్ సందర్శించి పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జి. అశోక్ రెడ్డి.ఏఎస్ఐ ఎస్. సుధాకర్.హెడ్ కానిస్టేబుల్ సుధాకర్. మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మిలాద్ ఉన్ నభి సందర్భంగా

అమీర్అలీ ఫౌండేషన్ ద్వారా పేషెంట్లకు బ్రెడ్ పంపిణి కార్యక్రమం
(ప్రజా గొంతుక న్యూస్) నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రతినిధి// షేక్ షాకిర్:: హాలియా



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ ప్రభుత్వ ఆసుపత్రిలో అమీర్ అలి ఫౌండేషన్ ద్వారా పేషెంట్లకు బ్రెడ్ పంపిణీ కార్యక్రమం మిలాద్ ఉన్ నబి రోజున మహమ్మద్ ప్రవక్త త్యాగం భోధన దాతృత్వం గురించి స్మరించుకుంటూ ఆయన అడుగుజాడల్లో అందరు నడవాలని శక్తివంతమైన మోటివేటర్ గా ఆయన సేవలని కొనసాగిస్తూ నిరాశ్రయులైన వృద్ధులకు ఆనారోగ్యంతో భాదపడుతున్న కుటుంబాలకి చేయూత ఇస్తున్న అమీర్అలీ ఫౌండేషన్ సేవలు ఆదర్శం అన్నారు అనుముల మండలం మధారిగూడేం గ్రామానికి చెందిన హౌస్ పెయింటర్ అమీర్అలీ తనవంతు భాధ్యత గా సమాజసేవలో పాల్గొంటూ నేటి యువతకి మార్గదర్శకంగా ఉండటం అభినందనీయం మిలాద్ ఉన్నబి సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రి లో పేషెంట్స్ కి బ్రెడ్ పండ్లపంపిణి కార్యక్రమం నిర్వహించడం ఆనారోగ్యంతో భాదపడుతున్న ఒక కుటుంబానికి బియ్యం నిత్యావసర సరుకులు కూరగాయలు అందించటం అభినందనీయం అమీర్అలీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అమీర్అలీ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ ఏ మతంచేప్పినా పేదవారి ఆకలి నిరాశ్రయులైన వారిపట్ల జాలి కరుణ తో ఉండాలని చెబుతుంది మన పూర్వంవచ్చిన ప్రవక్త లు చూపిన ప్రార్థన దయాగుణం క్షమగుణం ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు ఈ కార్యక్రమములో తనవంతు సాయం అందించినవారు యం డి బాబుద్దీన్,మరియు నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యొక్క కుమారుడు షేక్ అర్మాన్ మాలిక్, షేక్ మహబూబ్ అలి,సయ్యద్ వలి,ఖాజా మైనుద్దీన్,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు

## సాయుధ పోరాట చరిత్రను పాఠ్య పుస్తకాలలో చేర్చాలి:

యానాల దామోదర్ రెడ్డి
వలిగొండ సెప్టెంబర్ 16 ప్రజా గొంతుక ప్రతినిధి

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు -భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తెలంగాణ రాష్ట్ర పిలుపుమేరకు ఈనెల 11 నుంచి 17 వరకు జరుగుతున్న వారోత్సవాల సందర్భంగా సిపిఐ వలిగొండ మండల కౌన్సిల్ ఆధ్వర్యంలో సోమవారం.భారీ బైక్ ర్యాలీ ని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్ జెండా ఊపి ప్రారంభించారు సంయుక్తంగా మాట్లాడుతూ.1947 ఆగస్టు 15వ తేదీన భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ, హైదరాబాద్ సంస్థానం తెలంగాణ లో 8 జిల్లాలు మహారాష్ట్ర ఐదు జిల్లాలు కర్ణాటకలో మూడు జిల్లాలు అతిపెద్ద సంస్థానం ఖాసిం రజ్వీ ని ఆధీనంలో ఉండేది ప్రజా కారు ముఖాలు దొరలు, దేశ్ముఖిలు, పెత్తందారులు, జాగిరిదారులు తెలంగాణలో వెట్టి చాకిరి చేయిస్తున్న ప్రజలపై అనేక రకాల పన్నులు వసూలు చేస్తూ మహిళలను అనేక రకాల చిత్రహింసలకు గురి చేస్తూ నిరంకుశ పరిపాలన కొనసాగించేవారు నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ పేరుతో... రావి నారాయణరెడ్డి, మగ్దూం మోహినుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి సెప్టెంబర్ 11-1947లో సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారు నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా గ్రామాలలో ఉండబడిన ప్రజలు వారికి అందిన ఆయుధాలు చేత భూని ఖాసిం, నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాత్రమే పోరాటాన్ని సాగించారు ఆ పోరాటంలో కమ్యూనిస్టు యోధులు 4000 మంది రక్త తర్పణ కబడ్డారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలపాక యాదయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎలగందుల అంజయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంజి వీరస్వామి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, బాలగోని సత్యనారాయణ, అంబటి అంజయ్య, పులిపలుపుల మల్లేశం, కట్ల యాదగిరి, నరిగే యాదయ్య,నార్కట్పల్లి మచ్చగిరి, సలగంజి కృష్ణ కుమార్, కొయ్యవర రామ్ మల్లు, మారోజు నరసింహ చారి, ఎల్లంకి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు



### వీర తెలంగాణ సాయుధ పోరాట కేంద్రాల

# సందర్శనను జయప్రదం చేయండి.

వలిగొండ సెప్టెంబర్ 16 ప్రజా గొంతుక ప్రతినిధి.




సిపిఎం.వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల్లో భాగంగా వలిగొండ.మండల పరిధిలోని ఈనెల 17న జరుగు సాయుధ పోరాట కేంద్రాల సందర్శన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి ఒక ప్రకటనలో కోరారు సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆనాటి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట కేంద్రాల్లో అమరుల స్థూపాలను,కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించడం జరుగుతుందని తెలిపారు మండల పరిధిలోని పహిల్వాన్ పురం,రెడ్ల రేపాక పులిగిల్ల,సుంకిషాల గ్రామాల్లో జరిగే సభల్లో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ తో పాటు జిల్లా నాయకత్వం పాల్గొంటారని ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు, గ్రామశాఖ కార్యదర్శులు,ప్రజా సంఘాల నాయకులు పార్టీ సభ్యులు పాల్గొనాలని కోరారు..

# ఘనంగా వొడితల రాజేశ్వర్ రావు

# జయంతి వేడుకలు..

పూలమాల వేసి నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం కృషి చేసిన వ్యక్తి ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ఎంపీ వొడితల రాజేశ్వర్ రావు 93వ జయంతి వేడుకలు హుజురాబాద్ పట్టణంలో అయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా హుజురాబాద్ ప్రాంతానికి ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు.పేదల పక్షాన నిలబడి వారికి కనీస అవసరాలు తీర్చడానికి ప్రయత్నం చేశాడని,గల్లి నుండి ఢిల్లీ వరకు అందరితో కలివిడిగా మెదిలి హుజురాబాద్ అభివృద్ధికి తనవంతు సహాయం చేశారని గుర్తు చేసుకున్నారు. ఆశయాలను కొనసాగిస్తూ,ప్రజలకు సేవ చేయడంలో కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్ అన్న ముందు ఉంటున్నారని,రాబోయే కాలంలో హుజురాబాద్ ప్రజలకు ప్రణవ్ అన్న మరింత సేవ చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ నియోజకవర్గం నాయకులు సలీం కిరణ్ సతీష్ రెడ్డి కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను

# లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక ప్రతినిది : శాయంపేట 16/09



హనుమకొండ జిల్లా శాయంపేటమండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 13 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు మొత్తం రూ.3,04,500/- విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూబిసీఎం సహాయనిధి ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందని అన్నారు. ఆపదలో సీఎం సహాయ నిధి ఆపద్భాందవునిలా ఆదుకుంటుంది అని తెలిపారు. మానవతాదృక్పథంతో సీఎం రేవంత్ రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఖరీదైన వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఈ ఫండ్ ఆసరాగా నిలుస్తుందని, బాధితులు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగపరచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపీడీవో, గ్రామ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం

మహిళా కమిటీ జిల్లా అధ్యక్షురాలుగా గంధ మల్ల. మల్లమ్మ. నియామకం
యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ 16 ప్రజా గొంతుక ప్రతినిధి




తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలుగా వలిగొండ మండల కేంద్రంలో చెందిన గంధ మల్ల. మల్లమ్మను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షులు పోతు జ్యోతి రెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ నియామక పత్రం ఆదివారం సూర్యపేటలో జరిగిన చైతన్య యాత్రలో భాగంగా నియామక పత్రం అందజేశారు

# గ్రామానికి ప్రత్యేక అధికారి ముఖ్యమంత్రితో సమానం

ఇల్లీగల్ గా నడిపే క్రషర్లకు నోటీసులు ఇవ్వండి గుడుంబా తయారీని అడ్డు కట్టే వేసే విధంగా ప్రయత్నం చేయాలి
భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 16/09



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో అన్ని గ్రామాల స్పెషలాఫీసర్లు ఇతర శాఖల అధికారులు మరియు గ్రామ కార్యదర్శులతో భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ ముఖ్యమంత్రితో సమానమని పేరుకే అధికారిగా కాకుండా తన వృత్తిని బాధ్యతయుతంగా పనిచేయాలన్నారు మరియు మండలంలోని చుట్టుపక్కల గ్రామాలలో ఉన్నటువంటి క్రషర్లు ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా నడుపుతున్నారని వారి వద్ద నుండి గ్రామానికి రోడ్డుకు గాని ఇతరత్రా పనులకు డస్ట్ మరియు కంకర తెప్పించుకొని అన్ని విధాలుగా ఉపయోగించుకోవాలన్నారు ఒకవేళ ఇవ్వని ఎడల వారికి నోటీసులు పంపి వారు మీ చుట్టూ తిరిగేలా చేయాలన్నారు సర్పంచ్ ఎన్నికలు జరిగే వరకు మీ బాధ్యతను గ్రామానికి అభివృద్ధి దిశగా నడిపించాలన్నారు ప్రతి గ్రామంలో పోలీసులు ఎక్సైజ్ శాఖ డిపార్ట్మెంట్ వాళ్లు గుడుంబా నియంత్రణ చేపట్టాలని గుడుంబా అమ్మేవారిని తయారు చేసే వారిని నియంత్రించే విధంగా సూచనలు ఇవ్వాలని మీ యొక్క అధికారాన్ని వినియోగించుకోకపోతే చేతగాని వాళ్ళగా ప్రజలు అనుకుంటారని అందువలన గ్రామ కార్యదర్శులు ,స్పెషల్ ఆఫీసర్లు బాధ్యతయుతంగా పనిచేసి గ్రామాలను అభివృద్ధి చేయాలని తెలిపారు

# ఘనంగా గణనాధుని నిమజ్జన వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి :శాయంపేట 16/09



హనుమకొండ శాయంపేట మండలంలోని అన్ని గ్రామాలలో గణనాథులను గణపతి బప్పా మోరియా జై బోలో గణేష్ మహరాజ్ కి జై, గణపయ్యా ఇక సెలవు అంటూ భక్తి శ్రద్ధలతో ఆ ఆదిదేవుడు గణనాథునికి మండల ప్రజలు వీడ్కోలు పలికారు. గణేష్ మండపాల వద్ద తొమ్మిది రోజుల పాటు మండపాల్లో ప్రతిష్టించిన వినాయకులను అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు.ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున చేరుకొని వినాయ కులను ఆటపాటలతో తీర్థప్రసాదాలు స్వీకరించి, సాంప్రదాయ వస్త్రాధారణతో యువతి, యువకులు నృత్యాలు చేస్తూ, రంగులు చల్లుకుంటూ, కేరింతల కొడుతూ, భక్తిశ్రద్ధలతో గణనాధునికి సెలవు పలికారు. నిమజ్జన ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ట్రాక్టర్లను,లారీలను,ట్రాలీలను మామిడి తోరణాలతో ముస్తాబులు చేసి విఘ్నేశ్వరుని నిమజ్జనానికి తరలించారు. శాయంపేట ఎస్సై మాట్లాడు తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నియమ నిబంధన పాటించా లని పేర్కొన్నారు మండల కేంద్రంలోని చెరువుల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది చెరువుల వద్దకు గణనాథులను తీసుకువెళ్తున్న నేపథ్యంలో చిన్న పిల్లలను వెంట తీసుకెళ్లకూడదని, భక్తిశ్రద్ధలతో, నియమ నిబంధనలతో తరలివెళ్లాలని అన్నారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆ ఆది దేవుణ్ణి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు,ప్రజలు పెద్ద ఎత్తున

# గణేష్ నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 16**



బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డు బాలాజీ నగర్ లో స్థానిక సీనియర్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ నిమజ్జన శోభాయాత్రలో కాంగ్రెస్ నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ అనిల్ కుమార్ రెడ్డి యువజన నాయకులు ప్రవీణ్ రెడ్డి'లు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం గణపతి లడ్డును భక్తుడికి అందజేశారు స్థానిక నాయకులను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు అనంతరం గణపతిని స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు యువకులు భక్తులు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# టి పిసిసి చీఫ్ ప్రమాణ స్వీకారం లో

## పాల్గొన్న బొల్లారం కాంగ్రెస్ నాయకులు

**ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 16**



టి.పిసిసి అధ్యక్షుడి గా మహేష్ కుమార్ గౌడ్ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు పి.జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఆదివారం నగరంలోని గాంధీభవన్'కు తరలి వెళ్లారు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తామని నాయకులు దీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో టి పిసిసి మెంబర్ శ్రీనివాస్ రెడ్డి కార్మిక నాయకుల పి లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు వి.ప్రవీణ్ రెడ్డి, మున్సిపల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కుంఫు విద్యార్థులను అభినందించిన గాగిలాపూర్ 27వ కౌన్సిలర్ శంకర్ నాయక్

**ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 16**



గత నెల ఆగస్టు 18 ఆదివారం నాడున 4 టి హెచ్ నేషనల్ లెవెల్ కరాటే అండ్ కుంఫు టైక్వాండో ఛాంపియన్ చిప్స్ టైగర్ కుంఫు అకాడమీ ద్వారా నిర్ణయించారు. గాగిలాపూర్ కుంఫు కరాటే మాస్టర్ నరేష్ మాస్టర్ ఆధ్వర్యంలో ఈ 4 టి హెచ్ నేషనల్ లెవెల్ లో గాగిలాపూర్ మరియు గండి మైసమ్మ విద్యార్థులు పాటిస్పేట్ చేశారు మన గాగ్గిలపూర్ 8 మెంబర్స్ పార్టిసిపెంట్ చేశారు అక్షయ స్ఫూర్తి నాని రోహి ఫస్ట్ ప్లేస్ గోల్డ్ మెడల్స్ సాధించారు ప్రేమ్ కుమార్ జై సింగ్ సాన్విక వైశాలి ధనుష్ సెకండ్ ప్లేస్ సిల్వర్ మెడల్స్ కైవసం చేసుకున్నారు. దీనిని గగిలాపూర్ 27వ కౌన్సిలర్ శంకర్ నాయక్ గగ్గిలాపూర్ విద్యార్థులను అభినందించడం జరిగింది. మరియు గ్రాండ్ ఛాంపియన్షిప్ గాగిలాపూర్ విద్యార్థులు సాధించారు

### వెల్దండ గ్రామంలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో

# మట్టి గణపతి విగ్రహాన్ని నిమజ్జనం

**ప్రజా గొంతుక న్యూస్ నర్మెట్ట**



వెల్దండ గ్రామంలో అత్యంత భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమాలతో యువత భక్తి పారవశ్యంలో నిమగ్నమై వినాయక నిమజ్జనాన్ని అత్యంత వైభవంగా చేశారు యూత్ అధ్యక్షులు నీల వెంకటేష్ మాట్లాడుతూ నవరాత్రులు పూజించుకున్న గణనాధునికి భక్తిశ్రద్ధలతో గ్రామాలలో



వివిధ గ్రామాలలో గణనాధునిని మద్యపానియాలకు దూరం ఉండి ప్రతి యువత భక్తిశ్రద్ధలతో బుజ్జ గణనాధుని నిమగ్నం చేయాలని కోరుకుంటున్నాను ఉత్సవంలో పాల్గొన్న గణేష్ యూత్ సభ్యులు గూటం కరుణాకర్ బాలగోని సంపత్ పుట్ట బిక్షపతి నీల సురేష్ మేకల సురేష్ పాకనాటి శ్రీనివాస్ దామెర శ్రీనివాస్ కాసర్ల ఉమాకర్ కళ్యాణం సత్యనారాయణ కళ్యాణం అబ్బయ్య, కళ్యాణం రాములు మల్లికార్జున్ కళ్యాణం చేర్యాల సంపత్ తదితర సభ్యులు పాల్గొన్నారు

# క్రైస్తవులు ఐక్యమత్యంగా ఉండి క్రైస్తవ సంక్షేమ అభివృద్ధిని సాధించాలి

**జిల్లా పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు మీసాల గోవర్ధన్**

**నియోజకవర్గ కోశాధికారి నూతనంగా ఎన్నికైన పేరాల రాజరత్నాన్ని సన్మానిస్తున్న పాస్టర్ లు**



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: క్రైస్తవుల ఐక్య మెత్తంగా ఉండి క్రైస్తవుల సంక్షేమ అభివృద్ధి కి కృషి చేయాలని సూర్యాపేట జిల్లా పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు మీసాల గోవర్ధన్ అన్నారు.స్థానిక సూర్యాపేట కుడ కుడ రోడ్డు స్నేహ నగర్ కాలనీలో నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ జనరల్ బాడీ సమావేశంసూర్యాపేట నియోజకవర్గ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు జలగం డేవిడ్ రాజు గృహంలో తన అధ్యక్షతన జరిగిన జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సూర్యాపేట నియోజకవర్గ పట్టణ నాలుగు మండలాల పాస్టర్లు భావితరాల క్రైస్తవులకి ఉపయోగకరంగా సంఘాలు కమిటీలు పనిచేయాలని సూచించారు. సూర్యాపేట పట్టణంలో గ్రామాలలో సమాధులకి స్థలాలు లేక క్రైస్తవులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సమస్యను పరిష్కరించే బాధ్యత ప్రభుత్వాలపైనే ఉందని చెప్పారు. అనంతరం నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ కోశాధికారిగా పేరాల రాజరత్నం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించగా జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి కాపర్తి సైమన్ పాస్టర్ నుద్దేశించి వాక్య ప్రదేశం అందించగా సలహాదారి ధరావత్ లాజర్ నాయక్, కోశాధికారి పూజర్ల సామెల్ కిరణ్, సన్మానించి ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ కోక ఏసురత్నం, ఉపాధ్యక్షులు జలగం పీటర్ బాబు, ప్రధాన కార్యదర్శి ధరావత్ సాల్మన్ లింగ నాయక్, రూరల్ అధ్యక్షులు జి, సొలోమోన్ రాజు, పెన్ పహాడ్ అధ్యక్షులు గంటపగు ఇమ్మానుయేలు, ఆత్మకూర్ అధ్యక్షులు కోట సామ్సన్, చివ్వెంల అధ్యక్షులు పెరిక దాస్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కోదూరు ఎజ్రా, ఆత్మకూర్ ప్రధాన కార్యదర్శి కోట యోహాను, తుంగతుర్తి సహాయ కార్యదర్శి కె, బాబు, రూరల్ సిహెచ్, అబ్రహం, నియోజకవర్గ సభల కో కన్వీనర్ దుబ్బ రాజరత్నం ప్రేయర్, కన్వీనర్ దామెర్ల జోసెఫ్, ఎగ్జిక్యూటివ్ నెంబర్ సిరిపంగి సుదర్శన్, ఎగ్జిక్యూటివ్ నెంబర్ నిమ్మన గోటి ఏలియా, పాస్టర్ నతా నేలు, తదితరులు పాల్గొన్నారు

# అమరవీరుల ఆశయాలను కొనసాగించాలి

**ప్రజా గొంతుక న్యూస్**

**ఆత్మకూరు (ఎం)**



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఎందరూ మహానుభావులు అసువులు బాసినారు.ఆ అమరవీరుల ఆశయలను కొనసాగించాలని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలన్నారు. సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని కామ్రేడ్ బొమ్మగాని ధర్మబిక్షం,కామ్రేడ్ గుర్రం యాదగిరిరెడ్డి,కామ్రేడ్ చాకలి ఐలమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి వారికి జోహార్లు అర్పించినారు. నిజాం నిరంకుశ పాలన ఫ్యూడల్ వ్యవస్థకు, దోపిడీకి, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన అమరవీరుల అడుగుజాడల్లో ఆశయ సాధన కోసం నడవాలని నాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలిపించిన మహావీరులు రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మఖ్దూం మొహినుద్దీన్ పిలుపుని అందుకున్న గ్రామాలలో ప్రజలు కారంపొడి రోకలీ బండలతో నిజం ప్రభు,దొరల,భూస్వాముల, పెత్తందార్ల కబంధ హస్తాల్లో ఉన్న ఒక్కొక్క గ్రామాన్ని విముక్తి చేసుకుంటూ దాదాపు 3000 గ్రామాలను విముక్తి చేయబడ్డాయని, భూస్వాముల నుండి10 వేల ఎకరాల వరకు భూమిని పేద ప్రజలకు పంపిణీ చేశారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి మారుపాక వెంకటేశం, మండల సహకార్యదర్శి బత్తిని నరేష్, మండల కార్యవర్గ సభ్యులు సోలిపూర%శీ% లింగారెడ్డి, జల్ది రాములు,జక్క దయాకర్ రెడ్డి, బొబ్బల లాల్ రెడ్డి, కసరబోయిన సత్తయ్య,సుంకరి రామచంద్ర ,మారూపక స్వామి, ఎండి నహీం,సిపిఐ సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి మండల కౌన్సిల్ సభ్యులు కూరెళ్ల మచ్చ గిరి, మారుపాక మల్లేష్,అంభోజు రాములు, సుధ గాని పృధ్వి, తాళ్లపల్లి నరసయ్య, మరిపెల్లి రాములు ,భాషాబోయిన జన్నయ్య, చంద్రయ్య,సుధా గాని ఆగయ్య,గోపనమైన గోపాల్, బత్తిని లింగయ్య, ఎస్ఆర్ చెంద్రమౌళి, కె రామనర్సయ్య, యువజన నాయకులు భాష బోయిన నరేందర్, బుర్ర ప్రవీన్

తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకాలు విజ్ఞాన భాండాగారాలు

## చౌటుప్పల్ ఏసీపీ పీ.మధుసూదన్ రెడ్డి

**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలో పుస్తకాల విజ్ఞాన భాండాగారాలని చౌటుప్పల్ ఏసీపీ పి. మధుసూదన్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ పట్టణంలో నవ చేతన సంచార పుస్తక ప్రదర్శనను ఆయన సోమవారం ప్రారంభించి మాట్లాడారు. ఒక మంచి పుస్తకం పదిమంది స్నేహితులతో సమానమని తెలిపారు. ఎంతోమంది మేధావులు తమ విజ్ఞానాన్ని పుస్తక రూపంలో



విడుదల చేస్తారని చెప్పారు. ప్రతి ఊళ్లో గ్రంథాలయం, ప్రతి ఇంట్లో పుస్తకాలు ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ విజ్ఞానం కోసం మంచి పుస్తకాలను చదివే అలవాటును అలవర్చుకోవాలని సూచించారు. 'చిరిగిన చొక్కా అయినా తొడుక్కో మంచి పుస్తకం కొనుక్కో' అని పెద్దలు చెప్పిన మాటను గుర్తు చేశారు. పుస్తకాలు లేని ఇల్లు కిటికీలు లేని గృహం లాంటిదని తెలిపారు. పిల్లలకు చిన్నతనం నుంచి పుస్తక పఠనం అలవాటు చేయడం వల్ల భాషా నైపుణ్యం, విజ్ఞానం పెరుగుతుందని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లలకు, యువతకు, మహిళలకు, పెద్దలకు విజ్ఞానాన్ని, వినోదాన్ని అందించే అన్ని రకాల పుస్తకాలను గ్రామస్థాయిలోకి తీసుకు వచ్చినందుకు నవ చేతన పబ్లిషింగ్ హౌస్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు బచ్చనగోని గాలయ్య, సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచి పొట్ట సత్యం, కలకొండ సంజీవ, కొండూరు విప్లవ్, రామలింగం, టంగుటూరి రాములు, రొండి నరసింహ, రెహమాన్, జి. భాస్కర్, నవచేతన సంచార పుస్తకాలయం ఇన్చార్జి సుధాకర్, సిబ్బంది స్వామి, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఓదెల ను ఆదర్శ గ్రామంగా గుర్తించాలి...

**ప్రజా గొంతుక ప్రతినిధి :**



కరీంనగర్ పట్టణానికి వచ్చిన కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని,సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మేరుగు భీష్మాచారి, ప్రతినిధులు మేరుగు సారంగం యస్.రాజకనకయ్యలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, వినతి పత్రం అందజేశారు.అవయవ, శరీర, నేత్ర, చర్మ దానాల. అంశాన్ని ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలలో పొందుపరచాలని, ప్రతి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు సేవలు అందించే నేత్ర సేకరణ సిబ్బందిని నియమించాలని తెలపడం జరిగిందని మా సంస్థ శరీరదాన స్ఫూర్తి ప్రదాత "కాళోజీ" ఆదర్శంతో, 2008 గాంధీజయంతి రోజు కోల్ బెల్ట్ ఏరియా లో పురుడుపోసుకున్నది. సంస్థ అవయవ, శరీర, నేత్ర, చర్మ దానాల ముఖ్య లక్ష్యంతో పాటు, స్వచ్ఛ భారత్, స్వచ్ఛ తెలంగాణ కోసం కృషి చేస్తూ ఉన్నది. ఇందులో భాగంగా ఇప్పటి వరకు మరణించిన మహనుభావుల నుండి 1190 పైన నేత్రదానాలు, 90 పైన అవయవదానాలు, 125 పైన శరీరదానాలు సేకరించి మానవ మనుగడకు తోడ్పడడం జరిగిందని 1300 పైగా అవగాహన సదస్సులు నిర్వహించడం ద్వారా 60 వేలకు పైగా ప్రజలు ఈ దానాలకు అంగీకారం తెల్పడం జరిగిందని ఇందులో ముఖ్యంగా పెద్దపల్లి జిల్లా మారుమూల ఓదెల మండలంలో 180 కి పైగా నేత్ర, అవయవ, శరీర దానాలు చేశారని సదాశయ ఫౌండేషన్ చేసిన చైతన్యం తో ఓదెల మరియు అబ్బిడిపల్లి గ్రామ పంచాయతీలు వారి పరిదిలో ఏ వ్యక్తి చనిపోయినా నేత్రదానం చేయాలని గ్రామ పంచాయతీ నుండి తీర్మానం చేసి , పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కి సమర్పించడం జరిగిందనిఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్యం అవయవదాత అంతిమ సంస్కార కార్యక్రమం అధికారలాంఛనాలతో జరపాలని, ఖర్చుల నిమిత్తం 10,000/- ఇవ్వాలని, వారి కుటుంబానికి ప్రశంసాపత్రం, మెమింటోను కలెక్టర్ లేక ఆయన సమాన హెూదా అధికారితో ఇప్పించాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే మన తెలంగాణ ప్రభుత్వం కూడా ఇంతకంటే మెరుగైన విధంగా అవయవదాతలకు మరియు ఈ అంశంపై కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థలకూ సహకారం అందించగలరని, చాలా మంది తమ నేత్రాలు ఇవ్వడానికి ముందుకు వచ్చినా సేకరించే సిబ్బంది లేక చాలా సందర్భాలలో విధిలేక వదిలేయవలసి వస్తుందని అందువల్ల 24 గంటలు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులలో కార్నియా సేకరణ చేసే సిబ్బందిని సేవలందించే విధంగా నియమించుట వలన, కార్నియా అంధత్వ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దవచ్చునని, అందువలన మన తెలంగాణ దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా ఉంటుందని తెలిపారు. ఈ వినతి పత్రం స్వీకరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ సానుకూలంగా స్పందించి,సదాశయ ఫౌండేషన్ గత 16 సంవత్సరాలుగా అవయవ,శరీర దానాలపై చేస్తున్న కృషిని అభినందించారు.అలాగే ఓదెలను ఆదర్శ గ్రామంగా గుర్తించాలని సంబంధించిన అధికారుల తో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెరుగు సారంగం.తుమ్మ మధుకర్. భారత్ గ్యాస్ సత్యనారాయణ. శాతాల కుమారు. రవి.అశోక్. తదితరులు పాల్గొన్నారు.

# లోకల్ టాలెంట్ తో సినిమా

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ఎఫ్ ప్లస్ ఎఫ్ ఇస్ ఈక్వల్ టు మై ఫ్యామిలీ మూవీ షూటింగ్ ప్రారంభం ఎంసీఏ బాయ్స్ క్రియేషన్స్,మహేష్ నిర్మాణ సారధ్యంలో కుటుంబ కథ నేపథ్యంలో గొప్ప సందేశాత్మక చిత్రం షూటింగ్ సంబంధించిన పూజా కార్యక్రమాన్ని చర్ల మండల కేంద్రంలోని త్రికూట దేవాలయంలో ఘనంగా ప్రారంభించారు,ఈ సందర్భంగా డైరెక్టర్ భార్గవ్ మాట్లాడుతూ మినీ మూవీ చక్కని కదా అంశంతో కుటుంబ కథ సన్నివేశాలతో అద్భుతంగా కథ వచ్చిందని,త్రికూట దేవాలయంలో పూజా కార్యక్రమం నిర్వహించి మొదటి క్లాప్ కొట్టి షూటింగ్ కార్యక్రమాన్ని పూజతో ప్రారంభించామని, త్వరలోనే షూటింగ్ ప్రారంభం అవుతుందని, లోకల్ టాలెంట్ తో మినీ మూవీ తీసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని, దీనికి చర్ల మండలంలోని అధికారులు రాజకీయ నాయకులు ప్రజల సహాయ సహకారాలు అవసరమని మీ అందరి దీవెనలతో ఈ చిత్రాన్ని నిర్మిస్తామని డైరెక్టర్ వి భార్గవ్ తెలియజేశారు,అయితే నేడు యువత కుటుంబంలో ఎలా పెరగాలి అనే అంశంతో త్వరలో మీ ముందుకు తీసుకొస్తున్నామని చిత్ర యూనిట్ ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ సినిమాకి నిర్మాత కె.మహేష్ ఎంసీఏ బాయ్స్ క్రియేషన్స్ బ్యానర్ పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.కెమెరా మ్యాన్ కె.నవీన్ఎడిటర్ వెంకట్ షార్ట్ ఫిలిం బెస్ట్ యాక్టర్ అవార్డు గ్రహీత జి .లక్ష్మణ్ కుమార్ ప్రముఖ ప్రధాన పాత్రలో ఈ సినిమాలో నటిస్తున్నారు, ముహూర్తం స్టార్ట్ చేయడానికి సహకరించిన త్రికూట దేవాలయం కమిటీ సభ్యులకు ఈ సందర్భంగా చిత్ర యూనిట్ ధన్యవాదాలు తెలియజేశారు,ఈ చిత్రంలో నటి నటులు భార్గవ్,వంశీ, ప్రేమ్,ఈశ్వర్,లవన్ చంద్ర, సమీర్,చైతురావు,ఫర్జానా,లోహిత, మనీషా,హేమ సాధ్విక,స్రవంతి.బేబీ సుగీతిక తదితరులు నటిస్తున్నారు.

# గరీబ్ నవాజ్ రిలీఫ్ ఫౌండేషన్

## మిల్లాద్ ఉన్ నబీ సందర్భంగా పండ్ల పంపిణీ

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:**



మిల్లాద్ ఉన్ నబీ సల్లల్లాహు అలైహి వసల్లమ్ పండుగను పురస్కరించుకొని, దావతే ఇస్లామీ ఇండియా యొక్క వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ గరీబ్ నవాజ్ రిలీఫ్ ఫౌండేషన్ జిఎన్ఆర్ఎఫ్ ద్వారా పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ ముఖ్యమైన సందర్భం సందర్భంగా, ప్రభుత్వ ఆసుపత్రి మరియు పెద్దపల్లి స్ఫూర్తి హ్యాండికాప్డ్ స్కూల్ లో రోగులు మరియు విద్యార్థులకు పండ్లు పంపిణీ చేయబడ్డాయి.

ఈ కార్యక్రమం అవసరమైన వారికి సంతోషం మరియు మద్దతు అందించే ఉద్దేశ్యంతో నిర్వహించబడింది మరియు జిఎన్ఆర్ఎఫ్ సమాజ సేవ మరియు దయకు సంబంధించిన బంధాన్ని ప్రతిబింబిస్తుంది.ఈ కార్యక్రమంలో జి ఎన్ ఆర్ ఎఫ్ సభ్యులు సయీద్ మెహ్రాజ్, అరిఫ్, సయీద్ అక్బర్, నయ్యార్, సల్మాన్, అహ్మద్, ఇర్ఫాన్, మస్లేహుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం



**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్:: మిర్యాలగూడ ::నల్గొండ జిల్లా**

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మున్సిపాలిటీ 13 వ వార్డు నందు శ్రీరామ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం వైద్యం శివకుమార్,ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం అనంతరం మహా అన్నదానం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తిరుమలగిరి స్వర్ణలత ,వజ్రం, వైద్యం వంశికృష్ణ పద్మజ, వైద్యం శివకుమార్ ,మణిదీపిక తిరుమలగిరి అశోక్ తదితరులు పాల్గొన్నారు

## నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో లడ్డువేలం

**90 వేలకు గణేశ్ లడ్డు ను చేజిక్కించుకున్న దేప శ్యామ్**




**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**

యాదాద్రి భువనగిరి జిల్లా దండు మల్కాపుర్ గ్రామం లో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 9 రోజులు పూజలందుకున్న లడ్డూ ప్రసాదం ను నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు మాజీ వార్డు మెంబర్ దేప శ్యాంసుందర్ ముదిరాజ్ తోంబై వెయ్యిల రూపాయలు కైవసం చేసుకున్నారు.వారికి నేతాజీ యువజన సంఘ సభ్యులు అందజేశారు ఈ శోభాయాత్ర కార్యక్రమం లో అత్తపురం భుపాల్ రెడ్డి,మంనుకుంట్ల నర్సింహా గౌడ్, బోంతల రఘుపతి,ఈద్దుల హరిప్రసాద్,పబ్బు శ్రీనివాస్ గౌడ్ ఈద్దుల మస్తాన్ బాబు,ఎండబెట్ల జగన్ గౌడ్,వెంకటరెడ్డి యాదగిరి గిరివర్ధన్ ఇంద్రసేన అశోక్ మహేష్ హరిప్రసాద్ ఈశ్వర్ శివ కుమార్ సాయి నేత విజయ్ కుమార్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కమలయ్య గారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం.

**ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ జెడ్పీటీసి మహేష్ గుప్తా.**



**శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 16:**

మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలోని వినాయక నవరాత్రుల సందర్భంగా సోమవారం "మహాదేవ్ యూత్" సభ్యులతో కలిసి కమలయ్యగారి శ్రీకాంత్ అన్నదానం నిర్వహించడం జరిగింది అలాగే తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా వినాయకుడికి పూలమాలతో తిరస్కరించి కొబ్బరికాయ కొట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాజా మాజీ పత్రాల శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ ఉప సర్పంచ్ పద్మా వెంకటేష్,వార్డు సభ్యులు వంజరి కొండల్,కోవూరి వెంకటేష్,ముయ్యడి సింహం, బాసంపల్లి పోచ గౌడ్, కమలయ్యగారి లక్ష్మీనారాయణ, పంబాల సంతోష్ మరియు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బసంపల్లి రామా గౌడ్ అలాగే పిఎంజి యువసేన సభ్యులు "మహాదేవ్ యూత్" సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యువత చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా చేయాలి

**గంజాయి, మద్యం దొరకనివ్వకుండా చూడాలి**

**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**



గంజాయి బెల్ట్ షాపుల నిర్మూలనకు నయా కార్యాచరణ సిద్ధం చేయాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఇల్లీగల్ సేల్, డూప్లికేట్ లిక్కర్, గుడుంబాపై ఇప్పటివరకు ఎన్ని కేసులు నమోదు చేశారు. ఎక్సైజ్ అధికారుల సమీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు ఇల్లీగల్ సేల్, డూప్లికేట్ లిక్కర్, గుడుంబాలపై ఎన్ని కేసులు నమోదు చేశారంటూ ఎక్సైజ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో మద్యం ఇల్లీగల్ సేల్స్ జరగకుండా చూడాలని సూచించారు. మద్యం షాపుల వద్ద పక్కనే ఉన్న పర్మిట్ రూముల్లో ఉదయం నుండి తాగుడు మొదలు పెడుతున్నారని. ఫర్మిట్ రూముల్లో ఉదయం పూట తాగకుండా కేవలం సాయంత్రం ఐదు గంటల నుండి మాత్రమే పర్మిట్ రూములకు అనుమతులు ఇవ్వాలని చెప్పారు. మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో వైన్ షాపులను తన ఆకస్మికంగా తనిఖీ చేశానని, పర్మిట్ రూముల్లో ఉదయం నుండి తాగుతున్నారని అధికారులకు గుర్తు చేశారు. గత సంవత్సరం నవంబర్లో మద్యం అమ్మకాలు ఎలా ఉన్నాయి, ఈ సంవత్సరం డిసెంబర్ వరకు మద్యం అమ్మకాలు తగ్గయా పెరిగాయా అనే విషయాలను అధికారులను అడిగారు. మరో 15 రోజుల్లో మొత్తం మద్యం అమ్మకాలు, బెల్ట్ షాపులో నిర్మూలన, గుడుంబా నిర్మూలనపై సమీక్ష చేస్తానని తెలిపారు.యువత చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉంది యువత చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని, ముఖ్యంగా గంజాయి మద్యం దొరకనివ్వకుండా చేస్తేనే అది సాధ్యపడుతుందని అన్నారు గౌరవం మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు. మునుగోడు లోని తన క్యాంపు కార్యాలయంలో మునుగోడు మండల నాయకులు పోలీసులతో మునుగోడు మండలంలోని గ్రామాలలో బెల్ట్ షాపుల నిర్మూలన పై సమావేశం నిర్వహించారు. యువతను చెడు నుండి మంచివైపు మల్లేలా చూడాలని నాయకులకు పోలీసులకు సూచించారు.గంజాయి, బెల్టు షాపుల నిర్మూలనపై రిజిస్టర్ మెయింటైన్ చేయాలని, ఈ రిజిస్టర్లో ఏ ఏ గ్రామాలలో ఎంతమంది తాగుడుకు బానిసయ్యారు, ఎంతమంది యువత గంజాయి డ్రగ్స్ కి అలవాటు పడ్డారు అనే వివరాలు పొందుపరచాలని పోలీసులకు సూచించారు.ఈ రిజిస్టర్ మెయింటెనెన్స్ వల్ల (గంజాయికి, డ్రగ్స్ కి,మద్యానికి) బానిసలుగా మారిన వాళ్ళని కౌన్సిలింగ్ ద్వారా ఆ మత్తు నుండి బయటపడేసే విధంగా కార్యచరణ రూపొందిస్తున్నామని తెలిపారు.నియోజకవర్గాన్ని గంజాయి డ్రగ్స్ రహిత, బెల్ట్ షాపుల నిర్మూలన నియోజకవర్గంగా తీర్చిదిద్దడం కోసం కొత్త కొత్త ఆలోచనలతో కార్యాచరణ రూపొందించామన్నారు.ఆ కార్యాచరణ ప్రకారం నాయకులు పోలీసులు పనిచేయాలన్నారు.

# గణేష్ నవరాత్రుల వేడుకలలో ఎమ్మెల్యే జారే

**స్వామి వారి ఆశీస్సుల తో నియోజకవర్గ ప్రజలందరూ బాగుండాలి**



**ప్రజా గొంతుక సెప్టెంబర్ 16 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి**

ములకలపల్లి మండలం జగన్నాధపురం గ్రామం లో బొడ్రాయి సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన లంభోధర స్వామి వారి ని దర్శించు కున్న అశ్వరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ. అనంతరం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ.స్వామి వారి ఆశీస్సుల తో నియోజకవర్గ ప్రజలందరూ బాగుండాలి అని, నిమజ్జనం సమయంలో జాగ్రత్తగా జరుపుకోవాలని అన్నారు.అనంతరం కమిటీ సభ్యులు ఆయన ను శాలువా తో సత్కరించారు.మండలం లో గల రాజుపేట ములకలపల్లి కేంద్రం రామాంజనేయపురం కమలాపురం సూరంపాలెం గ్రామాలలో గల మండపా లలో అయన పూజలు చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు బత్తుల అంజి,మాజీ ఎంపిటీసి సున్నం సునిత,మాజీ సర్పంచ్ కారం సుదీర్ మండలం కాంగ్రెస్ నాయకులు సురభి రాజేష్ సొసైటీ పెద్దలు మీడియం రాజులు,సోడె రాజులు,మీడియం వెంగలరావు కమీటి సభ్యులు ఈర్ప గోపి,అరుణద్,కర్నాటి రమేష్,జలగం సాగర్ యువకులు మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం

**ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట :**



జిల్లా కేంద్రంలోని శ్రీ వేదాంత భజన మందిరంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మందిరంలో వేదాంత భజన మందిర కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథునికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గణేష్ నిమజ్జన శోభాయాత్రను నిర్వహించి నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా మందిర కమిటీ అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వేదాంత భజనా మందిరంలో గత 73 సంవత్సరాలుగా వినాయక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వినాయకున్ని పూజించడం వల్ల మనం చేసే పనుల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మందిర కమిటీ కార్యదర్శి నకేరికంటి రాజశేఖర్, కోశాధికారి సోమా అశోక్, పులిగిల్ల అర్జున్ గుప్తా, మొరిశెట్టి శ్రీనివాస్, వీరవెల్లి రామ్మూర్తి ఈగ వెంకటేశ్వర్లు కక్కిరేని విజయ్, కొత్తూరు రాజు, కొత్తూరు సందీప్,

సోమా సుమన్, షీలా శంకర్, పాల్వాయి రవీందర్, వరగాని వెంకన్న, శ్రీనివాస్,ప్రధాన అర్చకులు ధరూరి సింగారాచార్యులు, రాఘవాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## 45వ వార్డులో 36,116 రూపాయలకు గణపతి లడ్డూని దక్కించుకున్న తల్లాడ సాయి సంతోష్, ప్రజ్వల దంపతులు

**ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:**



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 45వ వార్డులో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద నిర్వహించిన గణపతి లడ్డూ పాటలో సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన తల్లాడ సాయి సంతోష్ ప్రజ్వల దంపతులు 36వేల 116 రూపాయలకు గణపతి లడ్డూను సోమవారం దక్కించుకున్నారు. ఈ సందర్భంగా నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా విఘ్నాలు తొలగి విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని నవరాత్రుల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి ప్రసన్న, శ్రీనివాసరావు, వెంకటరమణ, నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మధు ట్రావెల్స్ డ్రైవర్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణేశుని శోభాయాత్ర

**ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:**



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మధు ట్రావెల్స్ వద్ద మధు ట్రావెల్స్ డ్రైవర్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు సోమవారం తెలిపారు. మహిళలచే కోలాటం నిర్వహించారు. మధు ట్రావెల్స్ డైవర్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లడ్డూ వేలంపాట నిర్వహించగా లడ్డు పాటను గడ్డం వీరబాబు 50, 116 రూపాయలకు, లక్ష్మీమాల మట్టపల్లి గణేష్ 30,116రూపాయలకు, గణపతి ధోతి టవల్ ను ధరావత్ సాగర్ 23,116 రూపాయలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా వారికి మధు ట్రావెల్స్ ఓనర్స్ అసోసియేషన్ నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అభినందనలు తెలిపారు. అనంతరం గణేష్ శోభాయాత్ర ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధు ట్రావెల్స్ డ్రైవర్స్ , ఓనర్స్ గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# మంథనిలో దేవాలయాలను సందర్శించిన మాజీ క్రికెటర్ వెంకటపతి రాజు

**ప్రజా గొంతుక న్యూస్/మంథని/సెప్టెంబర్ 16**



మంత్రపురిగా ప్రసిద్ధిగాంచిన మంథనిలో ఆధ్యాత్మికత ఉట్టిపడుతుందని, ఇక్కడి పురాతనమైన దేవాలయాలను సందర్శిస్తే ఎంతో తృప్తి కలుగుతుందని ప్రముఖ అంతర్జాతీయ మాజీ క్రికెటర్ వెంకటపతి రాజు అన్నారు. సోమవారం మంథని పట్టణంలోని ఎంతో విశిష్టత కలిగిన శ్రీ భిక్షేశ్వర స్వామి, శ్రీ ఓంకారేశ్వర స్వామి, శ్రీ ఆంజనేయ స్వామి, శ్రీ మహాలక్ష్మి, శ్రీ శీలేశ్వర, శ్రీ సిద్దేశ్వర, శ్రీ గౌతమేశ్వర స్వామి, శ్రీ సీతారామ, శ్రీ బాల సరస్వతి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం సతీ సమేతంగా ఈ మధ్యకాలంలో ప్రముఖ స్పోర్ట్స్ జర్నలిస్టులు, క్రికెట్ కామెంటేటర్లు మహావాది సుదీర్, విజయకుమార్ ల మాతృమూర్తి స్వర్గస్తులైన సందర్భంగా వారి స్వగృహము వెళ్లి వారిని పరామర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో మంథని గ్రామం ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుందని, మేధావుల గడ్డగా పేరొందిన మంథని రావడం ఎంతో సంతోషం కలిగిస్తుంది అన్నారు. సనాతన సంప్రదాయాలను పాటిస్తున్న మంథని రావడం ఎంతో అదృష్టమని ఆయన భార్య ఉమామహేశ్వరి తెలిపారు. అనంతరం శ్రీ శీలేశ్వర, సిద్దేశ్వర దేవస్థానం, పెంజేరుకట్ట హనుమాన్ దేవాలయం తరపున లోకే మనోహర్ వెంకటపతి రాజు దంపతులు ఇరువురిని ఘనంగా సన్మానించి జ్ఞాపిక ను అందజేశారు. వెంకటపతి రాజు రాక సందర్భంగా పట్టణంలోని యువకులు ఆయన చూడడానికి ఇంత ఉత్సాహం చూపారు. భారతదేశ తరపున 1992, 96 ప్రపంచకప్ ల్లో ప్రాతినిధ్యం వహించారు. అలాగే 28 టెస్ట్ మ్యాచ్ ల్లో 93 వికెట్లు, 53 వండే మ్యాచ్ ల్లో 63 వికెట్లు సాధించారు. ఫస్ట్ క్లాస్ మ్యాచ్ ల్లో 589 వికెట్లు తీసుకున్నారు. 2002 నుండి 2007 వరకు ఇండియన్ టీం సెలెక్టర్ గా కొనసాగారు. అఫ్ఘనిస్తాన్ టీంకు మెయిన్ కోచ్ గా వ్యవహరించారు. క్రికెట్ తో కొత్తగా ఎంటర్ అవుతున్న టీమ్ లకు ఐసీసీ కోచ్ గా నియమించింది. ప్రస్తుతం ఆయన క్రికెట్ కామెంటేటర్ గా కొనసాగుతున్నారు. ఆయన వెంట మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమాదేవి, సీనియర్ కౌన్సిలర్ చొప్పకట్ల హనుమంతరావు, మాజీ సర్పంచ్ ఓడ్నాల శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉప్పట్ల శ్రీనివాస్, పెంటరి రాజు తదితరులు ఉన్నారు.

# భద్రాచలం బయలుదేరిన ఉధన్ రావు పల్లి గ్రామస్తులు

**భద్రాచలనికి బయలుదేరిన గణపయ్య**

**ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్**





గణేష్ ఉత్సవాల సందర్భంగా ఉదన్ రావు పల్లి గ్రామం నుండి భద్రాచలానికి రేపటి రోజుకు 11వ రోజు కాబట్టి. సోమవారం సాయంత్రం భద్రాచలానికి భక్తి భావంతో ఊరంతా భజనలతో చిన్న పెద్ద ప్రతి ఒక్కరూ కలిసి ఘనంగా గణేష్ విగ్రహాలను ఊరేగించి. భద్రాచలానికి బయలుదేరారు. ఈ సందర్భంగాగ్రామ పెద్దలు.యువకులు.కలిసి.అంగరంగ వైభవంగా. పండగ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో. గొల్ల సత్తయ్య. గొల్ల ఎల్లప్ప. గొల్ల రమేష్. శేఖర్. శ్రీ జంగం శ్రీనివాస్. ఎస్ అంజయ్య. కోస్గి రాములు. గుడిసె ఆంజనేయులు. గుడిసె నరసింహులు. శ్రీ జంగం బాలయ్య. గ్రామంలో ఉన్న యువకులు పెద్ద మొత్తంలో పాల్గొని గణేష్ నవరాత్రుల ఉత్సవాలను ఘనంగా కొనసాగించారు....

# తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవలు పరిగి లో ఘనంగా నిర్వహించిన సీపీఐ నాయకులు

**ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్**



పరిగిలో పట్టణ కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవల సందర్భంగా సీపీఐ ఆధ్వర్యంలో %ఎజూఅ% జెండా ఎగురవేయడం జరిగింది ఈ సందర్భంగా సీపీఐ పరిగి డివిజన్ కార్యదర్శి పీర్ మహమ్మద్, పరిగి మండల కార్యదర్శి ఎం.వెంకటేష్, లు మాట్లాడుతూ నిజాం ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఫ్యూడల్ అణచివేత దోపిడీలకు వ్యతిరేకంగా జరిగింది తెలంగాణ సాయుధ పోరాటం మాతృభాష కోసం భూమి కోసం భుక్తి కోసం మట్టి మనుషుల ధిక్కార స్వరమా అది ఏఐటిసి తరపున మాఖదుం మోహినుద్దీన్ ఆంధ్ర మహాసభ తరపున రవి నారాయణ రెడ్డి, తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ తరపున బద్దం ఎల్లారెడ్డి, సాయుధ పోరాటం రైతంగ పోరాటానికి 1947 సెప్టెంబర్ 11న పిలుపునిచ్చారు కమ్యూనిస్టులు పేద ప్రజలు విరోచితంగా పోరాటం చేయడంతో భూస్వాములు హైదరాబాద్ లాంటి నగరాలకు ఫలయానం చిత్తగించారు నిజాం ప్రభుత్వం పూర్తిగా బలహీన పడిపోయింది హైదరాబాద్ సంస్థానం కమ్యూనిస్టులు ఆక్రమిస్తారని భయంతో ఆనాటి నెహ్రూ ప్రభుత్వం నిజాం ప్రభువుతో లాలూచీ పడటం వలన కేంద్ర సైన్యం కేవలం మూడు

# రేషన్ బియ్యం పట్టివేత కేసు నమోదు

**వలిగొండ సెప్టెంబర్ 16 ప్రజా గొంతుక ప్రతినిధి**



వలిగొండ మండలంలోని రెడ్ల రేపక. గ్రామంలో సోమవారం టాటా ఏసీ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్.. బియ్యాన్ని. పట్టుకున్నట్లు వలిగొండ ఎస్సై యుగంధర్ సోమవారం విలేకరులకు తెలిపారు రేషన్ బియ్యం కొనుగోలు చేసిన తుర్కపల్లి మండలం మల్కాపురం గ్రామానికి చెందిన మాలోతు బాల్య. జనగామ జిల్లా రఘునాథపల్లి లక్ష్మీ తండకు.చెందిన. బానోతు సునీల్ వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ యుగేందర్ గౌడ్ తెలిపారు

# చెల్లని నాణేలు దానం, గాంధీ..!

**మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి**

**హైదరాబాద్ తెలంగాణ భవన్ లో ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి సంజయ్ కెపి వివేకానంద తో కలిసి మీడియా సమావేశం**



**ప్రజా గొంతుక /రంగా రెడ్డి బ్యూరో**

చెల్లని రూపాయి నాణేనికి రెండువైపులా బొమ్మలు ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, దానం నాగేందర్ అని వచ్చే ఉప ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోతారంటూ మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, పాడి కౌశిక్ రెడ్డి, డాక్టర్ సంజయ్ లతో కలిసి హైదరాబాద్ తెలంగాణ భవన్ లో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సంకుచిత మనస్తత్వం బయటపడిందనిరాష్ట్రంలో తొమ్మిది నెలలుగా శాంతి భద్రతలు క్షీణించాయన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలంటూ హైకోర్టు తీర్పు ఇచ్చిన తరువాత కాంగ్రెస్‌లో ప్రకంపణలు మొదలయ్యాయని చెప్పారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ మొదలు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. అరికెపూడి గాంధీని రెచ్చగొట్టి కౌశిక్ ఇంటిపై దాడికి పురిగొల్పారన్నారు. వర్షాలతో నష్టపోయిన ఖమ్మం జిల్లాలో హరీశ్‌రావు సహా బీఆర్ఎస్ నేతలు పర్యటించారని, ఈ సందర్భంగా ప్రజల నుంచి అద్భుతమైన స్పందన రావడం చూసి రేవంత్ తట్టుకోలేక పోతున్నారని విమర్శించారు. కౌశిక్ రెడ్డి పై దాడికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూత్రధారి అని ఈ సందర్భంగా ఈ మీడియా సమావేశంలో పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు గాలికి గెలిచారని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వం మళ్ళీ రావడం ఖాయమని అన్నారు. తమ పార్టీ గుర్తుపై గెలిచిన అరికెపూడి గాంధీ దానం నాగేందర్ లు చిత్తుగా ఓడిపోక తప్పదని రెండు నియోజకవర్గాల్లో పరువు పోగొట్టుకోవడం ఖాయమని నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. నియోజకవర్గాల అభివృద్ధి పేరిట పార్టీలు మారి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారంటూ విమర్శించారు.

# పదివేలు ఆర్థిక సాయం అందించిన నర్సింగం

**అభినందించిన ఎస్సై జి. అశోక్ రెడ్డి**

**ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:**



ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో వినాయక మండపంలో నిరుపేద కుటుంబానికి పది వేల ఆర్థిక సాయం అందించి మచ్చ నర్సింగం మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సై జి అశోక్ రెడ్డి హాజరై ఎస్సై చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా మచ్చ నర్సింగం మాట్లాడుతూ,, తన సొంత గ్రామానికి చెందిన నిరుపేదలైన పైడిపల్లి శృతి కుమార్ కుటుంబానికి పది వేల రూపాయలు అందించడం జరిగిందన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా వినాయక నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజులు అన్న ప్రసాదం అందిస్తూ స్వామి వారి పేరు మీద అనేక సేవా కార్యక్రమం జరిపే వారమని ఈ సంవత్సరం నిరుపేద కుటుంబమైన పైడిపల్లి శృతి కుమార్ కుటుంబానికి ఆర్థిక సాయం చేయడంలో చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా పోత్కపల్లి ఎస్సై అశోక్ రెడ్డి మాట్లాడుతూ,, పేద కుటుంబానికి ఎంతో పెద్ద మనసు చేసుకొని పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు ఇలాంటి సేవా కార్యక్రమం చేయడం ఒక గొప్ప విశేషమని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ.ఈ కార్యక్రమంలో ఎస్ఐ అశోక్ రెడ్డి, మచ్చ నర్సింగం, మాజీ ఎంపీటీసీ చొప్పరి సారమ్మ రాజయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ నాయకులు ఎం డి రఫీ, మేక శ్రీనివాస్, ఉడిగె సదయ్య, తోట కొమురయ్య, బాషు మియా తదితరులు పాల్గొన్నారు.

# హం సాత్ ఫౌండేషన్,టీఎస్ మీసా ఆధ్వర్యంలో మహా రక్తదాన శిబిరం

**ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:**



మిలాద్ ఉన్ నబీ మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా జనగామ పట్టణ కేంద్రంలో గల ఏరియా హాస్పిటల్ లో హం సాత్ ఫౌండేషన్ టీఎస్ మీసా ఆధ్వర్యంలో మహా రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా పలు గ్రామాల ప్రజలు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనగామ సీఐ దామోదర్ రెడ్డి విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా రక్తదానం శిబిరం ఏర్పాటుచేసిన హం సాత్ ఫౌండేషన్ టిఎస్ మీసా నిర్వాహకులకు,శిబిరంలో రక్తదానం చేసిన అందరికీ అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో హం సాత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మహమ్మద్ యాకుబ్ పాషా,టీఎస్ మీసా జనగామ జిల్లా అధ్యక్షులు అంకుశవాలి,కోశాధికారి ఎండి అఫీజ్,రాష్ట్ర కోఆర్డినేటర్ తహిషిన్,రాష్ట్ర కార్యదర్శి ముస్తాయిద్దీన్,ఖలీల్ అహ్మద్,సయ్యద్ ఇంతియాజ్,ఎండి మేరాజ్ ఉర్ రెహమాన్,ఎండి సాదిక్ ఉర్ రహ్మాన్,జనగామ ఏక్ మినార్ మక్కా మసీద్ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది మహమ్మద్ జమాల్ షరీఫ్,జామియా మజీద్ అధ్యక్షులు మసీఉర్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డిని చూసి వాళ్లు సిగ్గుపడుతున్నారు

**తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి**



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :- బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని చూసి హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలు సిగ్గుపడుతున్నారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి విమర్శించారు.ఇలాంటి వ్యక్తిని ఎందుకు గెలిపించామా? అని ఇప్పుడు నియోజకవర్గ ప్రజలంతా తలలు పట్టుకుంటున్నారని అన్నారు. సోమవారం ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. కౌశిక్ రెడ్డికి ఓటు వేసి గెలిచిపించింది ప్రజల సమస్యలు పరిష్కరిస్తారని.. కానీ, ఇలా మహిళలను కించపరిచేలా మాట్లాడి నియోజకవర్గ పరువు తీస్తాడని కాదని ఆమె ఎద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో తనకు ఓటు వేసి గెలిపించకపోతే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించారు.. గెలిచిన తర్వాత తనకు ప్రాణహాని ఉందని కొత్త పలుకులు పలుకుతున్నారని విమర్శించారు. ఇకనైనా కౌశిక్ రెడ్డి విజ్ఞతతో మాట్లాడాలని హితవు పలికారు.

# వినాయకులను ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం చేయాలి



## ఎమ్మెల్యే విజయ రమణారావు

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:**

పెద్దపల్లి పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద సోమవారం రోజున గణపతి నిమజ్జన వేడుకలను పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ మరియు మున్సిపల్ కమిషనర్ తో కలిసి వేడుకలను ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు అనంతరం వేదపండితులు ఎమ్మెల్యేని వేదమంత్రాలతో ఆశీర్వాదింది సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ.. పెద్దపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజులు జరుపుకొని నేడు



నిమజ్జనం కార్యక్రమాలను జరుపుకుంటున్నారన్నారు. ఇట్టి నిమజ్జన వేడుకల్లో ప్రజలు సంయమనం పాటించి నియమ నిష్ఠలతో ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించుకోవాలని కోరారు. పెద్దపల్లి మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి ఎల్లమ్మ చెరువు కట్టపై నిమజ్జన వేడుకలకు సర్వం సిద్ధం చేశామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖవారు పెద్దపల్లి సబ్ డివిజన్లోని పోలీసు బలగాలను అణువణునా మోహరించి పకడ్బందీ ఏర్పాట్లు చేశారన్నారు. విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా విద్యుత్ శాఖ సర్వం సిద్ధం చేసిందని పేర్కొన్నారు. సింగరేణి కోల్ మైన్స్ నుండి భారీ క్రేన్లను తెప్పించి ఎలాంటి ఇబ్బందులు జరగకుండా నిమజ్జనానికి పూర్తి ఏర్పాట్లు చేశామని ఈ సౌకర్యాలను ప్రజలందరూ వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ మరియు పోలీస్ శాఖ, విద్యుత్ శాఖ, మున్సిపల్ శాఖ మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహా వైభవంగా వినాయక నిమజ్జనోత్సవం

**మంచిర్యాల నియోజకవర్గం, నస్పూర్, సెప్టెంబర్ 16 ( ప్రజా గొంతుక న్యూస్ ):**



మంచిర్యాల జిల్లా నస్పూర్ మున్సిపాలిటీ లోని కృష్ణ కాలనీ లో వినాయక నిమజ్జనోత్సవం జరిగింది. శ్రీ నందీశ్వర గణేష్ మండలి ఆలయంలో గణేష్ విగ్రహ దాత కొండ్ర మమత సతీష్ దంపతులు, లడ్డు దాత రోడ్డ చంద్రకళ విజయ్ దంపతులు, లడ్డు ప్రసాద దాత తమ్మ లావణ్య జగన్ దంపతులు మరియు వెండి విగ్రహాల దాత ( లక్ష్మీదేవి, గణేష్ విగ్రహాలు ) పోగు అరుణ అశోక్ దంపతులు మొదలగు దాతలు, భక్తులు పాల్గొన్నారు. గణేష్ మహోత్సవం లో భాగంగా కృష్ణ కాలనీ శ్రీ నందీశ్వర గణేష్ మండలి ఆధ్వర్యంలో నవరాత్రులలో పూజలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. 9 రోజులు పూజలు చేయబడిన లడ్డు ప్రసాదం, గణపతి వెండి విగ్రహం, లక్ష్మీదేవి వెండి విగ్రహం, పూజ కలశం చెంబు, పలక మరియు నవగ్రహాల కలశం చెంబులను పలువురు భక్తులు గెలుచుకున్నారు. శ్రీ నందీశ్వర గణేష్ మండలి విగ్నేశ్వరుని నవరాత్రి పూజలు అందుకో బడిన వస్తువులను వేలంపాట ద్వారా భక్తులు గెలుచుకున్నారు. మొదటగా గణేష్ వెండి విగ్రహాన్ని 6600/- రూ. ( గణేష్ విగ్రహ దాత ) కొండ్ర మమత సతీష్ దంపతులు, లక్ష్మీదేవి వెండి విగ్రహాన్ని 8500/-రూ. కొండ్ర కనకయ్య, గణనాథని వద్ద తొమ్మిది రోజులు పూజలు చేయబడిన పలక 2000/- రూ. మరియు తూర్పున ఉన్నటువంటి కలశపు చెంబును 2700/- రూ. దాసరి రాములు దక్కించుకున్నారు. పడమర ఉన్నటువంటి కలశపు చెంబును 1700/- రూ. రోడ్డ విజయ్, దక్షిణమున ఉన్నటువంటి కలశపు చెంబును 2116/- రూ. చెరుకు వెంకన్న, ఉత్తరమున ఉన్నటువంటి కలుశపు చెంబును 1516/- రూ. బాణాల వెంకటేశ్వర్లు, నైరుతి కలశపు చెంబు 616/- రూ. జక్కుల రాజయ్య, ఆగ్నేయం కలిసపు చెంబు 1116/- రూ. భోగె సమ్ములు, వాయువ్యం కలిసపు చెంబును 1416/- రూ. రంగిశెట్టి రాజయ్య, ఈశాన్యం కలశం చెంబును 3716/- రూ కొండ్ర సునీల్ దక్కించుకున్నారు. అనంతరం నిమజ్జనోత్సవం కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో పూర్తి చేసినారు.

# గణపతి లడ్డు వేలం పాట

**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కోయిలగూడెం రామాలయం వద్ద ప్రతిష్టించిన వినాయకుని వద్ద లడ్డు వేలం పాటలో సుర్కంటి నాగరాజు రెడ్డి సరిత దంపతులు 1,35, 116 రూపాయలకు వేలంపాటలో లడ్డుని దక్కించుకున్నారు

# ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో వినాయకుడి నిమజ్జన కార్యక్రమం

**(ప్రజా గొంతుక న్యూస్) నాగార్జునసాగర్ నియోజకవర్గం ప్రతినిధి//షేక్ షాకీర్:: హాలియా**



నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా మున్సిపాలిటీ సాగర్ రోడ్డు నందు ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం అనంతరం నిమజ్జన కార్యక్రమం ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు నీలా ఉష, మారం అనిత, చీదళ్ళ రాణి, కొండూరు రాధిక, కట్టా సరిత, తదితరులు పాల్గొన్నారు

# చెక్కులు పంపిణీ చేసిన నాగార్జున సాగర్ శాసన సభ్యులు

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి నక్కల లింగారెడ్డి**



నల్గొండ జిల్లా : నాగార్జున సాగర్ నియోజకవర్గం, పెద్దవూర మండలం, పెద్దవూర లో కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన నాగార్జున సాగర్ నియోజకవర్గం శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి

# భువి నుంచి దివికి తరలిన గణనాథుడు

## గంగమ్మ ఒడిలో చేరిన విగ్నేశ్వరుడు

**ప్రజాగొంతుక న్యూస్ సెప్టెంబర్ 16, నాగారం.**



కీసర మండలం, నాగారం మున్సిపాలిటీ, రాంపల్లి ఒకటో వార్డు, రాయల్ ఫోర్ట్ హోమ్స్ కల్చరల్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్లో గణేష్ చవితి 9వ రోజు సందర్భంగా ముఖ్యఅతిథిగా నాగారం ఒకటో వార్డు కౌన్సిలర్ చింతల రమేష్ విచ్చేసి గణనాధుని పూజలో పాల్గొన్నారు. అనంతరం అత్యంత భక్తిశ్రద్ధలతో గణనాధునికి కాలనీవాసులు పూజల నిర్వహించి మేళా తాళలతో, ఆటపాటలతో శోభాయాత్ర నిర్వహించి గంగమ్మ తల్లి ఒడ్డుకి చేర్చారు, ఈ శోభాయాత్రలో రాయల్ ఫోర్ట్ హోమ్స్ కల్చరల్ అసోసియేషన్ కమిటీ మెంబర్స్, కాలనీవాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ సంపత్ కి రాష్ట్ర కమిటీలో చోటు..

**ప్రజా గొంతుక/ కేసముద్రం/ సెప్టెంబర్/16**



జర్నలిస్ట్ హౌస్ సైట్ వెల్ఫేర్ కమిటీ రాష్ట్రకార్యవర్గ సభ్యునిగా మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలకేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బండి సంపత్ కుమార్ నియామకం టియుడబ్ల్యూజే(ఐజేయు) లో అత్యంత కీలకమైన ఈ..రాష్ట్రకమిటీలో చైర్మన్ తోపాటు. ఏడుగురు మాత్రమే సభ్యులు ఉంటారు. కీలకమైన విభాగంలో రాష్ట్రకమిటీలో జిల్లా నుంచి స్థానం దక్కించుకున్న సంపత్ ను మహబూబాబాద్ జిల్లాకమిటీ అభినందించింది ..

# గణనాధుడికి ఘనంగా వీడ్కోలు

**ప్రజాగొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్**




జమ్మికుంట లో ఘనంగా గణనాధుని నిమర్జనం అంగరంగ వైభవంగా సాగింది. గణనాథుని ఆశీస్సులు ఈ ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ పూజలు నిర్వహించి వీడ్కోలు పలకడం జరిగింది. 9 రోజులు పూజలు అందుకున్న గణనాథుడు అంగరంగ వైభవంగా వీడ్కోలు పలకడం జరిగింది. గణేశుడి ఆగమనం, నిష్క్రమణ సరైన ఆచారాలతో ఒక శుభ సమయంలో చేయాలి. పది రోజుల పాటు సాగిన ఉత్సవాలు పదకొండో రోజు వినాయకుడి విగ్రహం నిమజ్జనం వేడుకలు ముగిసాయి.



# ఓదెలలో పలు రైళ్లు ఆపుటకు కేంద్రమంత్రికి వినతి పత్రం

**ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :**



ఓదెల హిందూ వాహిని ఆధ్వర్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఓదెల ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెద్దపల్లి జిల్లాలోనే అతి పెద్ద దేవాలయం శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంకు చత్తీస్ ఘడ్. మహారాష్ట్ర. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మల్లికార్జున స్వామి ని దర్శించుకుంటున్నారు. భక్తుల సౌకర్యార్థం ఓదెల రైల్వే స్టేషన్ లో కరీంనగర్ నుండి తిరుపతికి వెళ్లే ఎక్స్ప్రెస్. కాజీపేట నుండి అజ్నికి వెళ్లే ఎక్స్ప్రెస్ ను ఆపాలని మంత్రికి వినతిపత్రం అందజే చేసినారు. ఈ కార్యక్రమంలో శాతాల కుమార్. రాచర్ల అశోక్. మెరుగు సారంగం . భారత్ గ్యాస్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

ప్రజా గొంతుక
మంగళవారం 17 సెప్టెంబర్2024

# గణపయ్య ఇక సెలవు......

## గంగమ్మ ఒడికి గణపయ్య.

**ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్**



నియోజకవర్గం పరిధిలోని పలు గ్రామాలలో గణపతి నవరాత్రి పూజలు అందుకున్న గణపయ్య సోమవారం సాయంత్రం గంగమ్మ గుడికి చేరారు జై బోలో గణేష్ మహారాజ్ కి జై గణేశా జై జై గణేశా అంటూ హెూరెత్తిన నినాదాలు పిల్ల పాపలతో గణపతి మండ పాలలో సమయపాలన లేకుండా సరదాగా గడిపారు..బొజ్జ గణపయ్యను చిన్నపిల్లలు దుఃఖంతో సాగనంపారు..రాంపూర్ గణపతి మండపంలో లడ్డువేలం పాటలో పాల్గొన్న సంఘం కొటేశం 6600 రూపాయలతో పాల్గొని లడ్డు కైవసం చేసుకున్నారు అనంతరం గణపతి మండపంలో గణపతి వెండి విగ్రహాలు దాతగా కొండ సాయి శ్రావణి దంపతులు 9 వెండి విగ్రహాలు లక్కీ డ్రాలో వచ్చిన వారికి అందజేశారు గణపతి నిమజ్జనానికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు.

# ఉర్సుగుట్టపై రాతి గొడ్డలి

**ఉర్సుగుట్టపై ఐదు వేల ఏళ్ల కిందటి ఆదిమానవులు**

**చరిత్ర పరిశోధకులు రెడ్డి రత్నాకర్ రెడ్డి**

**ప్రజా గొంతుక డెస్క్**



ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని "తెలంగాణ డిస్కవరీ బృందం " సభ్యులు చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి చొల్లేటి శ్రీనివాస్ , ప్రతాప్ మార్ఫ్ తో కలిసి వరంగల్ జిల్లాలోని లోన ఉర్సు గుట్టను సందర్శించారు .ఉర్సు గుట్ట పైభాగంలో "శృంగార కావ్యం"ను శాసనంగా రచించిన రెండు శిలల మధ్య ఉన్న ఇరుకైన మార్గంలో నవీన శిలా యుగానికి చెందిన రాతి గొడ్డలిని కనుగున్నారు.బిసిఇ నాలుగువేల సంవత్సరాల కిందటి కొత్తరాతి యుగానికి చెందిన ఆది మానవులు ఈ ఈ గుట్ట కేంద్రంగా జీవించినట్లు ఈ రాతి గొడ్డలి ఆధారంగా చెప్పవచ్చును.గుట్ట కింద ఉర్సుగుట్ట చెరువు , మరొక పక్కన భద్రకాళి చెరువు చుట్టూ అడవి ఉండడంతో శిలాయుగం మానవులకు ఆవాసయోగ్యంగా ఉంది. గుట్టపై భాగంలో అరుదైన రెండు శాసన కావ్యాలతో పాటు , గుట్ట చుట్టూ ప్రకృతి రమణీయంగా కనిపిస్తుంది. పర్యాటకుల జాడలేక గుట్ట ప్రాంతమంతా చెట్ల పొదలతో కూడి ఉంది. పర్యాటకుల సంచారం లేక చారిత్రక ప్రాంతాలైన గుట్టలు క్వారీలకు బలి అవుతున్నాయి. చారిత్రక ఆధారాలన్నీ కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. దీనికి పరిష్కారంగా చరిత్రను కామన్ సబ్జెక్టుగా పాఠశాల స్థాయి నుంచి ప్రవేశపెట్టాలి . దీనివలన విద్యార్థులలో , యువకులలో చారిత్రక యాత్రల పట్ల ఉత్సుకత కలుగుతుందని పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి తెలియజేశారు.

# బహిరంగ సభ కరపత్రాల ఆవిష్కరణ

**సిపిఎం బచ్చన్నపేట మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్**

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**



బచ్చన్నపేట మండల కేంద్రం చౌరస్తాలో సిపిఎం పార్టీ బచ్చన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17న జనగామ పట్టణంలో జరిగే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పక్షోత్సవాల బహిరంగ సభ కరపత్రాలను ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ వెట్టిచారి విముక్తి కోసం తెలంగాణ ప్రాంతంలో జరిగిన సాయుధ పోరాట వీరుల త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియజేయడం కోసం సిపిఎం పార్టీ ముందుకు తీసుకుపోతుందని అన్నారు ఈ బహిరంగ సభకు రాజస్థాన్ రాష్ట్రం షికార్ ఎంపీ కామ్రేడ్ అమ్రా రామ్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని ఈ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మినలాపురం ఎల్లయ్య గంగరబోయిన సమ్మయ్య ఏళ్ల బుచ్చిరెడ్డి ఎర్ర కనకయ్య ఎండి పాషా ఏనుగుల రాములు సిద్ధిరాములు వెంకటయ్య లింగం తదితరులు పాల్గొన్నారు

# జిల్లా పెరిక కుల అధ్యక్షుడి మాతృమూర్తి మృతి

**పూల దండలు వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర పెరిక కుల వర్కింగ్ ప్రెసిడెంట్ వలిశెట్టి సత్యనారాయణ..**




**ప్రజా గొంతుక/ బచ్చన్నపేటమండలం**

జనగామ జిల్లా కేంద్రంలో జిల్లా పెరికకుల అధ్యక్షులు ముత్తినేని వెంకటరమణ మాతృమూర్తి లలితమ్మ వయసు 75 అకస్మాత్తుగా ఆదివారం సాయంత్రం మరణించడంతో సోమవారం వారి భౌతిక కాయానికి రాష్ట్ర పెరిక కుల వర్కింగ్ ప్రెసిడెంట్ వలిశెట్టి సత్యనారాయణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సందెల బాల సిద్ధులులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వెంకటరమణ ఓదారిస్తు ధైర్యాన్ని చెప్పారు. అలాగే చరవాణిలో సైతం మాజీ ఎమ్మెల్యే శ్రీరాం భద్రయ్య, రాష్ట్ర అధ్యక్షులు మద్ద లింగయ్య, తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి గీత విజయ్ కుమారులు ఆయనకు మనో ధైర్యాన్ని ఇచ్చారు.నివాళులు అర్పించిన వారిలో రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, లక్కర్స్ ప్రభాకర్ వర్మ,, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాడిశెట్టి కృష్ణమూర్తి, జిల్లా యూత్ అధ్యక్షులు మల్యాల హరినాథ్, బచ్చన్నపేట పట్టణ అధ్యక్షులు మంచాల వెంకటయ్య, పట్టణ పరపతి సంఘం అధ్యక్షులు లెంకల కరుణాకర్, సందెల దుర్గ ప్రసాద్, కోన కరుణాకర్ తదితరులు ఉన్నారు.